**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:321 | మంగళవారం జూన్ 23, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు పూర్తి సహకారం

## దేవరకద్ర డిఆర్ఎస్ ప్రాజెక్ట్ సత్వరం చేపట్టాలి



### కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌తో సిఎం రేవంత్ భేటీ
### రక్షణ భూములు కేటాయించినందుకు కృతజ్ఞతలు

ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి రాష్ట్రం అన్ని విధాలా సహకారం అందిస్తుందని సిఎం రేంవత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి తమ ప్రభుత్వం భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయింపు వంటి అంశాల్లో పూర్తి సహకారం అందిస్తామని కేంద్రమంత్రికి రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో సోమవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు రాజ్‌నాథ్ సింగ్‌కు.. సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని కేంద్రమంత్రికి స్పష్టం చేశారు సీఎం. ఆదిలాబాద్‌లో రానున్న భారతీయ వాయుసేన ఎయిర్‌పోర్ట్‌ను భారీగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహకరిస్తామని వివరించారు. భారత వాయుసేన టెర్మినల్‌తో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన

మిగతాది 2లో

## స్వర్ణాంధ్ర ప్రణాళికపై ఐఎఫ్‌ఎంఆర్ ఒప్పందం

- స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలు
- ముఖ్యమంత్రి సమక్షంలో ఎంఓయూ
- రాష్ట్ర వృద్ధిరేటు 15 శాతమే లక్ష్యం
- పది సూత్రాల ప్రత్యేక మిషన్ సెల్స్
- హాజరైన కీలక ప్రతినిధులు, అధికారులు

మిగతాది 2లో



## భూమి గురించి అడిగితే ఎస్‌బిఐపై పగబట్టారు

- రాయదుర్గం భూముల వేలంపై హరీష్ రావు ఫైర్



హైదరాబాద్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అప్పటి ప్రభుత్వం ఎకరం భూమిచ్చిందని, అయితే...రేవంత్ రెడ్డి బ్యాంక్‌కు ఇచ్చిన భూమిని అమ్మేసిందని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. అంతేగాకుండా ఇప్పుడు ఎస్‌బిఐ మీద పగపట్టిందని మండిపడ్డారు.

2లో

# ధన బలముతో భూ ఆక్రమణలు..!!

## పట్టాదారుని రెవిన్యూ ఆఫీసు చుట్టూ తిరుగుతూ ఆకలి తో కేకలు ముదలాయే..!!

ఇందిరాగాంధీ ఇయామ్ లో "రెడ్డి, కర్నాల" ఇచ్చిన పట్టాలపై కన్నేసిన...

**ధన బలం భూ ఆక్రమ్‌ణ దారుడు...!?**





**పుల్లంపేట పోలీసుల తీరుపై తీవ్రమైన ఆరోపణలు..!**




ధన బలం భూ ఆక్రమణదారుడికి సపోర్ట్ చేస్తూ...

చట్టం ఉన్నా... చిత్తశుద్ధి లేదా?
న్యాయం కోసం పేదవాడు ఎక్కడికి వెళ్తాడు..?

**పట్టాదారుడి ఆవేదన**

ఉన్న స్థలమే మా జీవాధారం
పట్టా మా పేరు మీద ఉంది
అక్రమంగా మా భూమిని ఆక్రమించారు
అధికారులు కూడా మా వైపే వినరు
మా బతుకు రోడ్డుపై పడింది
మాకు న్యాయం చేయండి...



**భూమి లాక్కొనే ధన బలం... ప్రశ్నించే వారిని బెదిరింపు... ఇది ఏ న్యాయం?**

**ప్రజా డిమాండ్**

- అక్రమ అక్రమణదారులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- పుల్లంపేట పోలీసుల తీరుపై ఉన్నత స్థాయిలో విచారణఃజరపాలి
- పేద రైతుకు న్యాయం చేయాలి

మిగతాది 2లో

**న్యాయం చేయండి... లేని పక్షంలో పెద్ద ఉద్యమం తప్పదు!**

# ద్వారకా తిరుమల ఉద్యోగిపై వేటు..

## తప్పు ఒకరిది.. శిక్ష మరొకరికా.?

### విధి నిర్వహణలో వివక్ష.. బాధితుడికి న్యాయం ఎప్పుడు?






**ఉద్యోగి ఆవేదన**

నిజాయితీగా విధులు నిర్వహించిన ఉద్యోగిపైనే అధికారుల చర్య?
తప్పు చేసిన బాధ్యులపై చర్య ఎందుకు లేదు?

**ప్రజల ప్రశ్న**

తప్పు చేసినవారిపై చర్య ఎందుకు లేదు?
ఉన్నతాధికారుల జోక్యం ఉందా?

మిగతాది 2లో

# రైతులను ఇబ్బంది పెడితే చర్యలు



మిగతాది 2లో

# సంపాదకీయం

## మన సాహిత్యంలో మీ టూ!

జూలియా మే జోనాస్ నవల 'వ్లాదిమిర్' ఆధారంగా అదే పేరుతో తీసిన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ ఇటీవల విడుదలైంది. అందులో త్వరలో రిటైర్ అవ్వబోతున్న అమెరికన్ యూనివర్సిటీ ప్రొఫెసర్‌పై అతను విద్యార్థినులతో హద్దు దాటి ప్రవర్తించాడని మీ--టూ నిందలు మొదలవుతాయి. అతనిపై న్యాయ విచారణ కూడా మొదలవుతుంది. అతను తన తరఫు న్యాయవాదిగా కూతురినే నియమించుకుంటాడు. తండ్రిపై అపారమైన నమ్మకంతో అతన్ని బయటపడేయటానికి ఆమె అన్నివిధాలా ప్రయత్నిస్తుంది. ఫిర్యాదు చేసిన ఒక పూర్వవిద్యార్థినిని కేసు వెనక్కి తీసుకోమని బలవంతపెడుతుంది, బెదిరిస్తుంది. న్యాయ విచారణ మొదలయ్యాక, ఒక్కొక్కరూ ప్రొఫెసర్ వ్యవహరించిన తీరును పంచుకుంటారు. ఏ ఆరోపణలోనూ బలం లేదు, కేసు వీగిపోతుందని దాదాపు ఖాయం అయిపోతుంది. తండ్రిని గెలుస్తున్నాడని కూతురు మురిసిపోతుంది. చివరిగా కూతురు కేసు వెనక్కి తీసుకోమని ఒత్తిడి పెట్టిన అమ్మాయి తన కథ చెప్తుంది: ఆమె చిన్న ఊరు నుంచి ఎన్నో కలలతో పై చదువుల కోసం ఈ యూనివర్సిటీలో చేరింది. ప్రొఫెసర్‌ను ఆరాధించింది. అతని లాంటి విజయాలు సాధించాలని ఆశయంగా పెట్టుకుంది. ఎవరూ తెలియని, ఎలా మసలుకోవాలో తెలియని ఆ విద్యాసంస్థలో అతన్నే దిక్సూచిగా పెట్టుకుంటుంది. కానీ అతను దాన్నే అలుసుగా తీసుకుని, ఆమెకు మానసికంగా, శారీరకంగా దగ్గరయ్యేలా వ్యవహరిస్తూ, చివరకు ఆమె చదువు మధ్యలో ఆపేయడానికి కారకుడవుతాడు. ఈ అమ్మాయి కథ విన్నాక కూతురికి తండ్రిపై అసహ్యం వేస్తుంది. కేసు వాళ్ళే గెలిచి ఉండచ్చు కానీ, ఇలాంటి ఆరోపణల వెనుక న్యాయ వ్యవస్థలు గుర్తించలేని నష్టాలెన్నో ఉంటాయని ఆమెకి అర్థమవుతుంది. తన తండ్రి అధికారాన్ని దుర్వినియోగం చేసిన తీరు కొందరి జీవితాలను కోలుకోలేని దెబ్బ కొట్టిందని గ్రహిస్తుంది.

మీ--టూ మూవ్?మెంట్‌ను దాని చుట్టూ జరిగే గందరగోళపు వాదోపవాదాలను అర్థం చేసుకోడానికి ఈ కథ పనికొస్తుందని దీన్ని ఉటంకించాను. ఈ ఏడాది జ్ఞానపీఠ్ అవార్డును తమిళ రచయిత, గేయకర్త వైరముత్తుకు ఇవ్వడంతో పెద్ద దుమారమే లేచింది. ఆయన ఎందుకు అనర్హుడో చెప్పడానికి ప్రధానంగా రెండు కారణాలు వినిపించాయి: అతను రాసిన సాహిత్యం కన్నా తమిళంలో మరెంతో గొప్ప సాహిత్యం ఉందన్నది ఒక కారణం, ఆయనపై మీ--టూ ఆరోపణలు ఉన్నాయన్నది రెండో కారణం. చాలా విడ్డూరంగా, తమిళ సాహిత్యంలో హేమా హేమీలు అనదగ్గ వారి నుంచి కొత్తగా తమ గొంతులు వినిపిస్తున్నవారి దాకా (ఆడవారితో సహా) మొదటి కారణాన్నే ఎక్కువ ఎత్తిచూపారు. వైరముత్తుపై ఉన్న మీ--టూ ఆరోపణలు ఒకటీ రెండూ కావు, చిన్నాచితకవీ కావు. వాటి వల్ల కెరీర్లు పోగొట్టుకున్నవాళ్ళు ఉన్నారు. అతని కెరీరూ వెనుకంజ వేసింది.

మీ--టూ నిందల ప్రస్తావన వచ్చినప్పుడు కూడా "నేర నిరూపణ జరగలేదు కదా? మరెందుకు అవార్డును ఇవ్వకూడదు/ వెనక్కితీసుకోవాలి?" లాంటి ప్రశ్నలు వినిపిస్తుంటాయి.

పదిమంది అపరాధులు తప్పించుకున్నా పర్లేదు, ఒక నిరపరాధికి శిక్ష పడకూడదని మన న్యాయవ్యవస్థ నమ్ముతుంది. సాక్ష్యాధారాలు క్షుణ్ణంగా పరీక్షించిన మీదటనే, వాటికి తిరుగులేదని నిర్ధారించుకున్నాకే శిక్షలు వేస్తుంది. అయితే మీ--టూ కేసుల్లో ఎక్కువగా న్యాయస్థానం వరకూ వెళ్ళనివే, వెళ్ళినా నిరూపించలేనివే ఉంటాయి. ఎందుకంటే మీ--టూ అనేది కేవలం ఏదో ఒక్క దారుణ ఘటనో, దాని పర్యవసానమో కాదు. మీ--టూలో భాగంగా వచ్చిన కథనాలను తరచి చూస్తే వాటిల్లో కామన్‌గా కనిపించే లక్షణాలు కొన్ని ఉంటాయి:

మహిళలపై లైంగిక దాడులు, వేధింపులు చేసినవాళ్ళల్లో అధికార బలం కలిగినవాళ్ళే ఎక్కువ. కంపెనీల అధినేతలు, అభిమానుల బలం ఉన్న సెలబ్రిటీలు, ఇతరుల కెరీర్లను నిర్ణయించగలిగే స్థాయిలో ఉన్నవాళ్ళు... ఇలా. ఇక దాడులకు గురైన మహిళలు కింద స్థాయి ఉద్యోగినులు అయ్యుంటారు. దాన్ని అదనుగా తీసుకుని వారిపై దాడి చేసి, ఆ విషయం బయట పెడితే కెరీర్లు నాశనం అవుతాయని బెదిరిస్తుంటారు. ఒకవేళ వారు బయటపెట్టినా కూడా, ఇలాంటి విషయాలపై మన సమాజంలో మళ్ళీ బాధితులపైనే రాళ్ళు పడుతుంటాయి. మన న్యాయవ్యవస్థలు ఈ మొత్తం తంతుని వీలైనంత జటిలంగా చేసి, దాడికి గురైన వారిని మానసికంగా, ఆర్థికంగా పీల్చిపిప్పి చేస్తుంటాయి.

అంటే, ఇది ఒక పవర్ గేమ్! ఇక్కడే కేన్సిల్ కల్చర్ అక్కరకు వస్తుంది. ఎవరైతే అధికారం/ హోదా/ ప్రజాదరణ వంటి పీఠాలపై కూర్చున్నారో, వారిని ఆ స్థానాల నుంచి కిందకు దింపడానికి, లేదా కాస్తయినా కదిలించడానికి ప్రజాగ్రహమూ, ఆయా సంస్థలు తీసుకునే చర్యలూ వగైరా పనికొస్తాయి. ఒకడు దుర్వినియోగం చేసిన బలాన్ని వాణ్ణి నుంచి లాక్కునే ప్రయత్నం ఇది. వైరముత్తు విషయంలో, కేరళ కల్చరల్ అకాడమీ ప్రకటించిన "ఓఎన్వీ" అవార్డు వెనక్కి తీసుకోడానికి కారణం నిరసనలే!

ఇలాంటి సందర్భాల్లో బాధితులు కేవలం "మాకు అన్యాయం జరిగింది!" అని ఆరోపించడం లేదు, అప్రమత్తం అవ్వండని హెచ్చరిస్తున్నారు కూడా! పితృస్వామ్య వ్యవస్థలో మగవారికి ఉండే అధికారాన్ని, హోదాని, ప్రివిలేజ్‌ను పూర్తిగా రూపుమాపడం ఇప్పటికిప్పుడు అయ్యే పని కాదు. కానీ వాటిని ఇలా అవార్డులు, గుర్తింపులు ఇచ్చి పెంచుకుంటూ పోతే, బాధితుల నుంచి ఆ హెచ్చరికలు కూడా మూగబోయే ప్రమాదం

# ద్వారకా తిరుమల ఉద్యోగిపై వేటు..

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 22 రమేష్.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో చోటుచేసుకున్న ఒక ఉదంతం ఇప్పుడు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. నిబంధనలను ప్రశ్నించినందుకు ఒక ఉద్యోగిపై వేటు వేసి, 13 నెలలుగా సస్పెన్షన్‌లో ఉంచడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.దేవస్థానంలోని గ్రంథాలయంలో విజయ్ కుమార్, లక్ష్మీనరసమ్మ అనే ఇద్దరు గుమస్తాలు షిఫ్టుల వారీగా విధులు నిర్వహిస్తుంటారు. అయితే, లక్ష్మీనరసమ్మ తన విధులను విస్మరించి తన స్థానంలో వేరొకరిని పంపడం, తద్వారా గ్రంథాలయం తాళాన్ని పోగొట్టుకోవడం జరిగిందని సమాచారం. ఈ క్రమంలో ఉన్నతాధికారులు విజయ్ కుమార్‌ను పిలిచి, ఆయన వద్ద ఉన్న తాళాన్ని అప్పగించాలని ఆదేశించారు. దానికి ఆయన, "తాళం అప్పగిస్తే నా షిఫ్టులో విధులను ఎలా నిర్వర్తించాలి?" అని తన విధి నిర్వహణకు సంబంధించి ప్రశ్నించారు.విజయ్ కుమార్ తన బాధ్యత గురించి ప్రశ్నించిన మరుసటి రోజే మే 16, 2025, మెమో నెంబరు 1/356/2025 ద్వారా ఆయనపై 9 అభియోగాలు మోపి అధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. 15 రోజుల్లోగా సంజాయిషీ ఇవ్వాలని కోరినప్పటికీ, 13 నెలలు గడిచినా ఇప్పటికీ ఆయన్ని విధుల్లోకి తీసుకోలేదు.గ్రంథాలయం తాళం పోగొట్టిన అసలైన బాధ్యురాలు లక్ష్మీనరసమ్మపై ఎటువంటి చర్యలు లేకపోవడం గమనార్హం.ఇతర కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదైన ఉద్యోగులు సైతం యథావిధిగా విధులు నిర్వర్తిస్తుండగా, తన విధిని అడిగిన ఉద్యోగిని మాత్రం సుదీర్ఘకాలం సస్పెన్షన్‌లో ఉంచడం అధికారుల ఏకపక్ష నిర్ణయానికి అద్దం పడుతోందని స్థానికులు మండిపడుతున్నారు.సస్పెన్షన్ కారణంగా జీతం అందక,ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. విచారణ పేరుతో అధికారులు కాలయాపన చేస్తుండటంపై స్థానికులు, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

దేవదాయశాఖ ఉన్నతాధికారులు తక్షణమే ఈ విషయంలో జోక్యం చేసుకుని, మానవతా దృక్పథంతో వ్యవహరించి విజయ్ కుమార్‌కు న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఒక ఉద్యోగిపై జరిగిన ఈ వివక్షపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

# ధన బలముతో భూ ఆక్రమణలు...!! పట్టాదారుడు రెవిన్యూ ఆఫీసు చుట్టూ తిరుగుతూ ఆకలి తో కేకలు మొదలాయే..!!

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ జూన్ 22 జనసముద్రం**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట మండలం లో ఎగవరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు కుప్పాల కళ్యాణమయ్యా భార్య సుబ్బలచ్చమ్మ... వీరికి రంగంపల్లి పంచాయతీ లో సర్వే నెంబర్ 499 లో పూర నెంబర్ 4 -10 సెంట్లు ఆ నాలుగు ఎకరాల 10 సెంట్లు భూమి దాదాపుగా 1978 సం,,లో ఇందిరా గాంధీ గవర్నమెంట్ లో రెడ్డి కరణాలు ఉండే సమయంలో ఇచ్చిన డీకే టి పట్టా నెంబరు.111/1401 లో 499 సర్వేనెంబర్ లో ఉండు పొలాన్ని సాగు చేసుకుంటూ జీవనం సాగించడమైనది.. ఆ భూమి పట్టా కుప్పాల కళ్యాణమయ్యా పేరున ఉండడం 1983లో బావిని తవ్వించి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవారు, ఆ తరువాత అతను మరణాంతరం తన భార్య అయినటువంటి సుబ్బలక్ష్మి పేరు మీద ఆ భూమిని ట్రాన్స్ఫర్ చేయించుకుని, బోర్ వేయించుకుని, కరెంటు సర్వీస్ తీసుకొని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించడం జరుగుతున్నది.. ఈ సర్వే నెంబరు భూమి గాలేరు ఒ నగిరి కాలవ (జి ఎన్ ఎస్) సమీపంలో ప్రక్కనే ఈ నెంబర్ ఉన్నది.. ఈ సుబ్బలక్ష్మికి కుమారుడైనటువంటి సుబ్బరాయుడు వ్యవసాయం చేసుకుంటూ తల్లిని చూసుకుంటూ జీవనం సాగిస్తుంటే ... పటం ఈశ్వరయ్య కుమారుడైనటువంటి పటం చంద్రశేఖర్ ఎగవరెడ్డి పల్లి చెందిన వ్యక్తి రంగంపల్లి రాచపల్లి గ్రామంలో దాదాపుగా .. సర్వే నెంబర్లు 30 ఎకరాలు దాకా అనామతగా భూమిని ఆక్రమించుకుని.. నా సొంత భూమిని కూడా అది నాదేనంటూ గత ఐదు సంవత్సరాలుగా నన్ను చాలా ఇబ్బంది పెడుతూ అనేకమార్లు పుల్లంపేట పోలీస్ స్టేషన్ కి, పెద్ద మనుషులు సమక్షంలోకి , టైం గాని టైం లో నన్ను పిలిచి ఇబ్బంది పెడుతూ చేస్తున్నారంటూ సుబ్బ లచ్చమ్మ కుమారుడు సుబ్బరాయుడు వాపోతూ చెప్పుకొచ్చాడు.. 499 సర్వే నంబర్ లో ఉన్న నా భూమి నాలుగు ఎకరాల 10 సెంట్లు అతను ఆకుపై చేసుకున్న డికెటు భూముల్లో ఎటువంటి పేపర్లో పట్టాలు లేకుండా దౌర్జన్యం గా చేసుకుంటూ నా భూమిని అందులో కలుపుకోవాలని దురాశతో నన్ను నాన హింసలకు గురి చేస్తూ ఇబ్బంది పెడుతున్నాడు... అంటూ చెప్పు కొచ్చారు.. మండలంలోని అనేకమంది పెద్ద మనుషులు పటం చంద్రశేఖర్ ని మందలించి నువ్వు చేస్తున్నది తప్పు అంటూ చెప్పుకొచ్చారు.. ఆ తరువాత రెండు మూడు నెలలు నా పొలం దగ్గరకు రాడు మరల నేను పొలం దున్నుతున్న లేదా సాయంకాలం వేళల్లో నేను నా పొలం దగ్గర వ్యవసాయం చేసుకుంటూ ఉంటే మరలా వచ్చి రాత్రికి రాత్రి నీ భూమిని జెసిపి, డాక్టర్ డోజర్లు పెట్టి సదును చేస్తాను.. అంటూ నా మీదకి దౌర్జన్యం చేస్తూ ఇబ్బంది పెట్టడం జరుగుతున్నది, అయ్యా తిరుపతి జిల్లా కలెక్టర్ సారు, ఆర్డీవో రామ్మోహన్ సారు, పుల్లంపేట ఇంచార్జ్ అమర్నాథ్ ఎమ్మార్వో సారు మరియు పుల్లంపేట ఎమ్మార్వో సారు .. మీరందరూ నా పొలం పేపర్లను పరిశీలించి దౌర్జన్య కారుల నుండి నాకు ప్రాణ బిక్ష పెట్టి మరొక సారీ నా జోలికి గాని , నా పొలము జోలికి గాని రాకుండా.. పుల్లంపేట సీఐ మరియు ఎస్సై సమక్షంలో హద్దులు చూపిస్తారని కోరుతూ ప్రాధేయ పడుతూ విలేకరుల సమక్షంలో మీకందరికీ తెలియజేస్తూ చెప్పుకొస్తున్నాను...

# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు పూర్తి సహకారం

టెర్మినల్ బిల్డింగ్‌తో పాటుగా కార్గో, ఎమ్ఆర్‌వో , హ్యాంగర్ సౌకర్యాలను పెద్దఎత్తున ఏర్పాటు చేసేలా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. ఇటీవల పశ్చిమాసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎయిర్‌లైన్స్ తమ హ్యాంగర్స్‌ను ఏర్పాటు చేసుకోవడానికి అత్యంత అనుకూలమైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను ఆ దిశగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర సమీపంలో డీఆర్డీవో/డీఆర్‌డీఎల్ ఎంచుకున్న ప్రదేశంలో వారికి సంబంధించిన కీలకమైన ప్రాజెక్ట్‌ను త్వరగా మంజూరు చేయాలని కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. హస్తిన పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. దాదాపు 20 నిమిషాల పాటు వివిధ అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణభూములు బదలాయించినందుకు రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశమైనందువల్ల ఆదిలాబాద్‌లో వాయుసేన విమానాశ్రయానికి సహకరిస్తామన్నారు.

# రైతులను ఇబ్బంది పెడితే చర్యలు

మొదటిపేజీ తరువాయి

రైతులను ఇబ్బంది పెడితే డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, కంపెనీలపై కూడా చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఖరీఫ్-2026 ఎరువుల లభ్యత, పంపిణీపై మంత్రి సమీక్ష నిర్వహించారు. వ్యవసాయశాఖ అధికారులు, ఎరువుల కంపెనీ, అసోషియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. యూరియా, డీఏపీతో కాంప్లెక్స్ ఎరువుల బలవంతపు విక్రయాలు ఆపాలన్నారు. రైతులకు అవసరమైన ఎరువులనే అందించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అవసరమైన మేర కన్నా అధిక ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని మంత్రి చెప్పారు. యూరియా సరఫరాలో ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎరువుల బుకింగ్ యాప్ నిర్వహణ సజావుగా ఉండాలన్నారు. నానో యూరియా ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సహజ వ్యవసాయంపై రైతుల్లో ఆసక్తి పెరుగుతోందని తెలిపారు. సాధ్యమైనంత మేర రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలని, అధిక ఎరువుల వినియోగంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని వెల్లడించారు. ఎమ్ఆర్‌పీ ధరకే యూరియాను విక్రయించాలని, ఎమ్ఆర్‌పీకి మించి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని డీలర్లకు మంత్రి హెచ్చరిక జారీ చేశారు. యూరియా పక్కదారి పట్టకుండా ప్రత్యేక విజిలెన్స్ బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఎరువుల బస్తాకు పూర్తి లెక్క ఉండాలన్నారు. గతంలోలా అక్రమాలు, ఇబ్బందులు సృష్టిస్తే ఉపేక్షించబోమని.. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# భూమి గురించి అడిగితే ఎస్‌బిఐపై పగబట్టారు



మొదటిపేజీ తరువాయి

అచ్చంపేట బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఎస్‌బీఐకి ఇచ్చిన భూమిని వేలానికి ఇచ్చిండు.. భూమిని అమ్మేసిండు. అమ్మేస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్టుకు వెళ్లింది. మాకు ఎకరం భూమి ఇచ్చిర్రు. ఇది కూడా ఉచితంగా ఏం ఇయ్యలేదు. మేము దాదాపు రూ.20 కోట్లు పెట్టి ఈ భూమి కొనుక్కున్నమని.. ఈ భూమి మా పొజిషన్‌లో ఉన్నది. పైసల్ పెట్టి కొన్న మా భూమి రేవంత్ రెడ్డి ఎట్లా అమ్ముకున్నడు.. అని హైకోర్టుకు పోయారన్నారు.కోర్టు వాళ్లు పైసలు పెట్టి కొన్నది నిజమే కదా ఈ అమ్మకం తప్పు అని స్టే ఇచ్చింది. ఖతం రేవంత్ రెడ్డి ఎస్‌బీఐ మీద పగపట్టిండు. ఎస్‌బీఐని నిషేధిస్తాం. ఎస్‌బీఐలో ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లు బయటకు తీసేస్తాం. ఎస్‌బీఐకి రాష్ట్ర ప్రభుత్వానికి ఉండే ఖాతాలన్నీ తీసేస్తా.. అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను కూడా బ్లాక్ మెయిల్ చేస్తుండు.. రేవంత్ రెడ్డి తీరు ఎవరన్నా ప్రశ్నిస్తే పగబడ్తమన్నట్లు ఉంది. ఇవాళ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియానే నిషేధిస్తా అంటున్నడు.. రేపు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వరల్డ్ బ్యాంక్ కూడా నీ మాట వినలేదనుకో దాన్ని కూడా నిషేధిస్తా అంటాడు అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఒక ఒక బ్యాంక్ అయితే కావాలి కదా.. ఎవరు నీకు వ్యతిరేకంగా మాట్లాడితే ఆ బ్యాంక్‌నే నిషేధిస్తా అంటే మరి ఏం చేస్తడు.. నాకో డౌటు..కొత్తగా కొండల్ రెడ్డి బ్యాంక్ అని పెడ్తడో ఏమో.. పెట్టినా పెడ్తడు మస్త్ జమ అయినయ్ పైసలు. రేపు ఎనుముల కొండల్ రెడ్డి బ్యాంక్ అని పెట్టినా పెడ్తరన్నారు హరీశ్ రావు ఎద్దేవా చేశారు.

# స్వర్ణాంధ్ర ప్రణాళికపై ఐఎఫ్ఎంఆర్ ఒప్పందం

మొదటిపేజీ తరువాయి

స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. 2014-19 మధ్య 13.5 శాతం మేర సీఏజీఆర్ సాధించామని, వివిధ కారణాల వల్ల ప్రస్తుతం 11 శాతం మేర వృద్ధి రేటు నమోదైందని పేర్కొన్నారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రణాళికా విభాగం-కేఆర్ఈఏ యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ రీసెర్చ్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది.

**అవగాహనా ఒప్పంద వివరాలు**

స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల సాధనలో పది సూత్రాల అమలుపై ఈ ఎంఓయూ కుదుర్చుకున్నారు. రాష్ట్ర ప్రణాళికా విభాగం ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఐఎఫ్ఎంఆర్ సంస్థ ప్రతినిధి కపిల్ విశ్వనాథన్ ఒప్పందాలు మార్చుకున్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, వృద్ధిరేటు సాధనలో పది సూత్రాల మిషన్ సెల్స్ ఏర్పాటుతో పాటు కార్యక్రమం అమలుపై ఐఎఫ్ఎంఆర్ సంస్థ పర్యవేక్షణ చేయనుంది.

**ప్రభుత్వంతో కలిసి పరిశోధనలు**

జీరో పావర్టీ మిషన్, వాటర్ సెక్యూరిటీ, డీప్ టెక్ మిషన్లపై ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ రీసెర్చి సంస్థ రాష్ట్రంలో ప్రభుత్వంతో పనిచేయనుంది. ఈ ఒప్పందంలో భాగంగా క్షేత్రస్థాయిలో అధ్యయనం, విధాన పరమైన సూచనలు అందిస్తుంది. ఈ 10 సూత్రాలకు సంబంధించి కొత్త పద్ధతులకు సిఫారసు చేస్తుంది. తదుపరి దశల్లో మిగిలిన అంశాలపై పనిచేయాలని నిర్ణయించారు. పది సూత్రాల అమలుపై రాష్ట్రస్థాయి కమిటీతో పాటు మిషన్ వర్కింగ్ గ్రూప్‌లను కూడా ఏర్పాటు చేయనున్నారు.

**వివిధ రంగాలలో డీప్ టెక్ వినియోగం**

రాష్ట్రంలోని వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు డీప్ టెక్‌ను ఇంటిగ్రేషన్ చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఏఐ స్కిల్లింగ్, డ్రోన్ మ్యాపింగ్ ఆటోమొబైల్, మెటల్స్, స్టీల్, రేర్ ఎర్త్ మినరల్స్, సెమీ కండక్టర్స్, డిఫెన్స్ లాంటి రంగాల్లో ప్రాజెక్టులు ఏపీకి వచ్చాయని అన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీని కూడా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్, కేఆర్ఈఏ, ఐఎఫ్ఎమ్ఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 22,2026:**




భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజున భీమారం ఎస్సై ఏ. రాజేందర్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, భీమారం ఎస్సై ఏ. రాజేందర్, మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో డ్రగ్స్, గంజాయి, నీ యువత వినియోగిస్తూ తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారు, కాబట్టి ఎవరైనా వాటికి బానిసైతే వెంటనే మానుకోవాలని, విద్యార్థులు మంచిగా చదువు కోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మృతుడు నాప శివ కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ జూన్ 22**



కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సిలార్పల్లిలో నాప శివ(32)గారు ఆదివారం నాడు ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది ఇట్టి విషయాన్ని 14వ వార్డు కౌన్సిలర్ భవాండ్ల మంజుల మధు గారు వారి కుటుంబాన్ని సోమవారం పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయం కింద మృతుడి కుటుంబానికి రూ.15000/-లను అందజేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం పట్ల కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మనోహర్ రెడ్డి, బాబిదేవ్, రాధాకృష్ణ, మల్లేష్, శేఖర్, అంజయ్య, బాలయ్య పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 22, 2026:**





ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూరు పట్టణానికి చెందిన లింగ కృష్ణ తాను టైల్స్, మార్బుల్ వ్యాపారం నిర్వహిస్తున్నానని, అన్ లోడింగ్ సమయంలో హమాలీలు అధిక ధరలు చెబుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన దోమల చంద్రశేఖర్ తన కూతురు మందమర్రి లోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఆరవ తరగతి పూర్తి చేసిందని, మంచిర్యాలలోని వసతి గృహానికి బదిలీ చేయగలరని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నెన్నెల మండలం కోనంపేట గ్రామ రైతులు తమకు ముఖ్యమంత్రి గిరి వికాస్ పథకం కింద మంజూరైన బోర్లకు విద్యుత్ కనెక్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని ఎన్ టి ఆర్ నగర్ కు చెందిన చిలుక పద్మ తాము ఉంటున్న రేకుల ఇల్లు శిథిలావస్థకు చేరుకుందని, ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన మాగంటి సౌభాగ్యవతి తాను భూభారతి పోర్టల్ లో పాస్ పుస్తకం వివరాల సవరణ కొరకు దరఖాస్తు చేసుకున్నానని, దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం అమరవాది కు చెందిన తోటపల్లి లత తన భర్త మరణించినందున జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నానని, ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం గద్దెరాగడి ప్రాంతానికి చెందిన గొట్టే నరేందర్ బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లిలో అనుమతులకు మించి మట్టి తవ్వకాలు జరిగాయని, ఈ విషయమై పూర్తి విచారణ చేపట్టాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన సముద్రాల శంకర్ తమ గ్రామంలోని చెరువులపై జరిగిన అక్రమ ఆక్రమణలను తొలగించి చెరువులను పునరుద్ధరించాలని, శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్, వైద్యాధికారులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ నెల 29, 30 తేదీలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా 1 వేయి 836 సిబ్బంది 459 బూత్ ల ద్వారా పోలియో చుక్కల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పోలియో వ్యాక్సిన్ సురక్షితమైనదని, అనారోగ్యంగా ఉన్నవాళ్లు కూడా ఈ వ్యాక్సిన్ వేసుకోవచ్చని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా నీటి జనిత, కీటక జనిత వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, అన్ని శాఖల సమయంతో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాను పోలియో రహిత, ఆరోగ్య మంచిర్యాల గా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలి,

**●రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద ,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 22, 2026:**





యువత ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే విధంగా పట్టుదలతో కృషి చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ యువత లక్ష్యాలను ఉంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో అభ్యర్థులు జర్మన్ భాషను ఇష్టంగా నేర్చుకోవాలని తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారు తమ తల్లిదండ్రులను సంతోషంగా చూసుకోవాలని, ఇతరులకు ఆదర్శంగా నిలిచి మరింత మందికి అవకాశాలు కల్పించేలా కృషి చేయాలని తెలిపారు. విదేశాలలో స్థానిక నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, పనిలో బాస్ మేనేజ్మెంట్ 70 శాతం ఉంటే పని 30 శాతం ఉంటుందని, అభ్యర్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, జర్మనీలో నైపుణ్యం కలిగిన యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జర్మనీలో వారానికి కేవలం 32 నుండి 35 గంటల పని సమయం మాత్రమే ఉంటుందని, మిగతా సమయంలో ఇతర నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. యువతలో క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యసాధనపై దృష్టి ఉండాలని, జర్మన్ భాషను నేర్చుకోవడానికి ప్రతిరోజూ సాధన చేయాలని సూచించారు. జర్మనీలో ఉద్యోగం సాధించాలనే స్పష్టమైన లక్ష్యంతో శిక్షణ పొందితే విజయం సాధిస్తారని అన్నారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ శిక్షణ కేంద్రంలో అందిస్తున్న జర్మన్ భాషా శిక్షణను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. భాష శిక్షణను నిదానంగా, స్పష్టంగా నేర్చుకోవాలని శిక్షణ కాలం పూర్తి అయ్యేసరికి భాషపై పట్టు సాధించాలని, నైపుణ్యం సంపాదించాలని తెలిపారు. విదేశాలలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, శిక్షకులు, యువత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా వీరశైవ లింగాయత్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**●సంఘ బలోపేతానికి కృషి చేస్తాం: గుండవరం విధుమౌళి**

**ఎల్కతుర్తి జూన్ 22(జనసముద్రం)**



హనుమకొండ టీటీడీ కళ్యాణమండపంలో జరిగిన జిల్లా వీరశైవ లింగాయత్ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గుండవరం విధుమౌళి, మహాత్మ బసవేశ్వరుని ఆశయాలకు అనుగుణంగా వీరశైవ లింగాయత్ సామాజిక వర్గ అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర సంఘం సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేసి, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షుడిగా విధుమౌళి, ప్రధాన కార్యదర్శిగా పట్నంశెట్టి గౌరీ శంకర్, కోశాధికారిగా మారెళ్ల గంగాధర్‌తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను పారదర్శకంగా ఎన్నుకున్నారు. అనంతరం గత కార్యవర్గ సభ్యులు పట్నంశెట్టి వీర సోమయ్య, పట్నంశెట్టి శైలేష్ ప్రసాద్, దుర్గం సమ్మయ్యల సేవలను సంఘం అభినందించింది. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, సలహాదారులు, మహిళలు మరియు జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.



అధ్యక్షులు గుండవరం విధుమౌళి

# ఆధారాలు లేని అవినీతి ఆరోపణలు సరి కాదు : సర్పంచ్ పూనం ఉమా మహేశ్వరి.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 22.**

**-ఆధారాలు ఉంటే చూపించండి.. మేము లెక్కలు చూపించడానికి సిద్ధం.**



అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో సమన్వయంతో పనిచేస్తున్న సర్పంచులపై కొందరు గుత్తేదారులు అసత్య ఆరోపణలు చేస్తూ గిరిజన సర్పంచులను మానసికంగా వేధించడం బాధాకరమని జానంపేట గ్రామ సర్పంచ్ పూనం ఉమా మహేశ్వరి అన్నారు. సోమవారం జానంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, గ్రామపంచాయతీలో చేపడుతున్న ప్రతి పనిని గ్రామసభ తీర్మానాల ఆధారంగానే నిర్వహిస్తున్నామని, గ్రామసభలో ఆదాయ, వ్యయ వివరాలను కార్యదర్శి పూర్తిగా చదివి వినిపించిన తర్వాతే సభ్యుల సంతకాలు తీసుకుంటున్నామని చెప్పారు. పంచాయతీ పనులకు సంబంధించిన అన్ని రికార్డులు పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, ఎవరైనా వివరాలు కోరినా, సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా వివరాలు అడిగినా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే, గ్రామాభివృద్ధికి దోహదపడే పనులకే ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. అయితే కొంతమంది గుత్తేదారులు ఎంబీ (మెజర్‌మెంట్ బుక్)లు లేకుండా బిల్లులు పాస్ చేయాలని ఒత్తిడి తీసుకువస్తున్నారని, అలాంటి బిల్లులను ఏ విధంగా చెల్లించాలో జిల్లా కలెక్టర్ స్పష్టం చేయాలని కోరారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కొందరు పత్రికల ద్వారా అసత్య ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని కావాలనే తమపై దుష్ప్రచారం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు, మీడియాకు అవసరమైన సమాచారాన్ని పారదర్శకంగా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఖాజా హుస్సేన్, ఉప సర్పంచ్ రాజేష్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకపక్ష ఫీజుల పెంపు, పుస్తకాల అమ్మకాలపై విచారణ జరపాలి : కర్నె, బాబురావు.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 22.**



పినపాక ఏజెన్సీ ప్రాంతంలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యాహక్కు చట్టం, పాఠశాల విద్యా నిబంధనలను ఉల్లంఘిస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని సామాజిక సేవకులు కర్నె బాబురావు ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ అంకిత కి వినతి పత్రం అందజేశారు. అనంతరం కర్నె బాబురావు మాట్లాడుతూ పాఠశాల విద్యా నిబంధనల ప్రకారం ఫీజు పెంచే ముందు తల్లిదండ్రుల కమిటీ ఆమోదం, డి ఇ ఓ అనుమతి తప్పనిసరి అయినా మణుగూరు మండల పరిధిలోని పలు ప్రైవేట్ స్కూళ్లు 25% నుండి 50% వరకు ఏకపక్షంగా ఫీజులు పెంచుతున్నాయన్నారు. విద్యాహక్కు చట్టం సెక్షన్ 13(1) ప్రకారం ప్రతి స్కూల్ నోటీసు బోర్డుపై ఫీజు వివరాలు పెట్టాలని, కానీ కొన్ని పాఠశాలలు దీన్ని పాటించకుండా ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నాయని, కొన్ని పాఠశాలలు నిర్దిష్ట పుస్తక స్టాళ్లతో కుమ్మక్కై తల్లిదండ్రులను అక్కడే పుస్తకాలు కొనాలని, మార్కెట్ ధర కంటే 2-3 రెట్లు అధికంగా వసూలు చేస్తున్నాయి కావున తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంబంధిత దరఖాస్తులో పేర్కొన్నామని తెలిపారు. విద్యను వ్యాపారంగా మార్చకుండా, తల్లిదండ్రులకు న్యాయం జరిగేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# తీగలకుంటపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

**జనసముద్రం న్యూస్,కోహెడ జూన్22: (కోహెడ ప్రసాదరావు)**




సిద్దిపేట జిల్లా కోహెడ మండల తీగలకుంటపల్లి ప్రాథమిక పాఠశాల (ఎమ్మార్పీఎస్) విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజనానికి ఉపయోగపడేలా నాణ్యమైన స్టీల్ ప్లేట్లు, గ్లాసులను సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు. శ్రీ లక్ష్మీ నరసింహ ఫౌండేషన్ బాధ్యులు నక్క శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ శ్రీమతి మ్యాకల స్వర్ణలత సురేందర్ రెడ్డి , పాఠశాల చైర్మన్ విద్యార్థులకు వీటిని స్వయంగా అందజేశారు. నక్క శ్రీనివాస్ రెడ్డి సేవా దృక్పథం గ్రామీణ విద్యార్థులకు ఎంతో ఆదర్శనీయమని సర్పంచ్ స్వర్ణలత గ్రామ పెద్దలు కొనియాడారు. స్కూల్‌లో ఉన్న మరికొన్ని మౌలిక వసతుల కొరతను త్వరలోనే ఫౌండేషన్ తరఫున తీరుస్తామని ఫౌండేషన్ చైర్మన్ హామీ ఇచ్చారు. భవిష్యత్తులో స్కూల్ సమగ్ర అభివృద్ధికి, డిజిటల్ క్లాస్‌ల ఏర్పాటుకు, విద్యా సామగ్రి పంపిణీకి కూడా తమ ఫౌండేషన్ సిద్ధంగా ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్ నక్క శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం మరియు తీగలకుంటపల్లి గ్రామస్థులు శ్రీ లక్ష్మీ నరసింహ సేవా ఫౌండేషన్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజావాణి దరఖాస్తు లు సత్వరం పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోండి.





**●సంబంధిత అధికారులను ఆదేశించిన సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట**

**జనసముద్రం న్యూస్ జూన్ 22 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్న ప్రజలకు సంబంధిత అధికారులు వారి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజలు వారికి సంబంధించిన వివిధ సమస్యల గురించి నేరుగా ప్రజావాణిలో విన్నవించుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు.

సోమవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ అధికారుల సమక్షంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ దరఖాస్తుదారులు కోరిన విధంగా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా చర్యలతో పాటు రెవెన్యూ కు సంబంధించిన సమస్యలు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు నిరుద్యోగులకు సంబంధించిన వినతి పత్రాలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇందులో ముఖ్యంగా రెవిన్యూ సమస్యలు, పింఛన్లు, వివిధ సంక్షేమ పథకాలతో నిరుద్యోగులు వారికి సంబంధించిన సమస్యల గురించి పరిష్కరించాలని అలాగే పలు రకాల సమస్యలపై ప్రజలు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి ఆన్లైన్ చేసి సంబంధిత డివిజన్ అధికారులకు పంపుతూ, ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేసి, నిర్ణీత గడువులో పరిష్కారం జరిగేలా చర్యలు చేపట్టాలని, పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన అన్నారు.

ఈకార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ తోట రవికుమార్, ఆర్ అండ్ బి డి ఈ సతీష్ మరియు భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుండ్ల సింగారం గుడిసెల కూల్చివేతను ఖండిస్తూ సీపీఐ ధర్నా

**ఎల్కతుర్తి జూన్ 22(జనసముద్రం(**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి తహసీల్దార్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ధర్నా నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్రె లక్ష్మణ్ మాట్లాడుతూ, హనుమకొండ మండలం గుండ్ల సింగారంలో పేదలు వేసుకున్న గుడిసెలను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అర్ధరాత్రి సమయంలో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం జేసీబీలతో కూల్చివేయడం దారుణమని ఖండించారు. పేదలకు ఇల్లు, నివాస భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి పేదల గుడిసెలను యథావిధిగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి నిర్మల మనోహర్, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు తండ మొండయ్య, మంతుర్తి మల్లయ్య, మోహన్ రెడ్డి, వేముల కుమార్ స్వామి, వేముల కృష్ణకర్, ఎర్ర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమంలో ప్రతి రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం,

**•రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 22, 2026:**





ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రతి రంగాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో సామాజిక భవన నిర్మాణం పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, మండల తహసిల్దార్ వనజ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ లతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జైపూర్ మండల కేంద్రంలో 25 లక్షల రూపాయల 2025-26 సి.ఎస్.ఆర్. నిధులతో సామాజిక భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాల ద్వారా ఆఖరు గింజ వరకు కొనుగోలు చేయడం జరిగిందని, ఈ ప్రక్రియలో కొనుగోలు కేంద్రాల నిర్వహణ, లారీలు, హమాలీల సమస్యల పరిష్కారం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని, రైతులు అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని తెలిపారు. యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయాలని, అవసరం మేరకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రైతు భరోసా వంటి అనేక పథకాలను అమలు చేస్తూ అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా అర్హత గల నిరుద్యోగ యువతకు మందమర్రి ప్రాంతంలో జర్మనీ భాషపై శిక్షణ అందించి విదేశాలలో ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, సివిల్, ఎలక్ట్రికల్ ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించే దిశగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి నిరుద్యోగి టామ్ కామ్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. త్వరలో అటవీ శాఖ అనుమతులతో నూతన గని ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో 5 వేల మంది స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. అనంతరం భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 66 లక్షల సమగ్ర శిక్ష నిధులతో చేపట్టిన అదనపు వసతి గదులను భీమారం మండల తహసిల్దార్ సదానందం, భీమారం గ్రామ సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి , ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు. తరగతి గదిలో చదువుకుంటూ అక్కడే పడుకోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిసి అదనపు వసతి గదుల సౌకర్యం కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చెన్నూర్, మందమర్రి లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని, చెన్నూర్ మండలం సోమనపల్లి లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులు చేపట్టడం జరిగిందని, చెన్నూర్ లోని డిగ్రీ, జూనియర్ కళాశాలలలో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో పనులు చేపట్టి విద్యార్థులకు పూర్తి సౌకర్యాలతో విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో చదవాలని, ఉన్నత స్థాయిలో నిలిచి తల్లిదండ్రులకు సంతోషం అందించాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ విద్యా సంస్థను నవీకరిస్తూ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, విద్యార్థులు చక్కగా చదివి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. పేద ప్రజలకు విద్య, వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమంలో చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ఆసుపత్రిని జూలై 15వ తేదీన ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మందమర్రి ప్రాంతంలో గతంలో ఉన్న 50 పడకల ఆసుపత్రిని పునః ప్రారంభించే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జైపూర్ లో సి. ఎస్. ఆర్, నిధులతో సామాజిక భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మంచిర్యాల జిల్లాలో దాదాపు 200 ఇండ్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని, 8 వేల ఇండ్లు బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగిందని తెలిపారు. భీమారం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థుల సౌకర్యం కోసం అదనపు గదులు నిర్మాణం పూర్తి చేయబడి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలో విద్యార్థుల నమోదు ఎక్కువగా జరుగుతుందని, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత సంవత్సరం 25 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలో వినియోగించడం జరిగిందని, ఈ సంవత్సరం ఇప్పటివరకు 16 వేల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, దశలవారీగా మిగతా యూరియా రావడం జరుగుతుందని, యాప్ ద్వారా రైతులు తమకు అవసరమైన యూరియాను తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని దుకాణాలను ప్రతిరోజు పర్యవేక్షించడం జరుగుతుందని, రైతు వేదికలలో యూరియా సెంటర్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు వ్యవసాయ సాగులో అవసరమైన మెలకువలు, సూచనలను అధికారుల ద్వారా అందించడం జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకొని అధిక పంట దిగుబడి పొందాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ విద్య సంస్థలలో సకల సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. 100 మంది కంటే విద్యార్థులు అధికంగా ఉన్న పాఠశాలలలో ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

అనంతరం వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు అందించి విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, దుప్పట్లు అందజేశారు.

చెన్నూర్ మండలం లింగంపల్లిలో అమ్మవారి బోనాలకు జిల్లా కలెక్టర్, జైపూర్ ఎ.సి.పి. లతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

తదనంతరం కోటపల్లి మండలం పారుపల్లి గ్రామంలో లక్ష్మీదేవి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన సొంత నిధుల నుండి 1 లక్ష రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో అంతర్గత రహదారుల నిర్మాణం కొరకు 15 లక్షల రూపాయలు కేటాయించి భూమి పూజ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో 2 బోర్ వెల్ ఏర్పాటుతో పాటు 2 హైమాస్ లైట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పారుపల్లి-కోటపల్లి రహదారి నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నిర్మించిన ఇండ్లను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు కు దూరంగా ఉండండి

**•ఎస్సై అభిలాష్**

**జన సముద్రం న్యూస్, కోహెడ, జూన్ 22 : (కోహెడ ప్రసాదరావు)**



యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్సై అభిలాష్ అన్నారు.

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో సోమవారం మాదకద్రవ్యాల నిరోధక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.డ్రగ్స్ వ్యసనం ఒక వ్యక్తి కుటుంబ సమస్య మాత్రమే కాదని దేశ భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక దురాచారం అని కోహెడ ఎస్సై పుల్ల అభిలాష్ అన్నారు. మాదకద్రవ్యాలను సరఫరా చేయటం రవాణా చేయడం వినియోగించడం వంటివి చట్టరీత్యా నేరమని ఆయన హెచ్చరించారు.

ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు సమాజం మొత్తం మాదక ద్రవ్యాల పట్ల సరైన అవగాహన కలిగి విద్యార్థులకు మరియు యువతకు అర్థమయ్యేలా వివరించాలని, యువత ఆరోగ్యవంతంగా క్రమశిక్షణతో నైతిక విలువలతో ఎదిగినప్పుడే లక్ష్యాలు సహకారం అవుతాయి అని పేర్కొన్నారు.

విద్యాసంస్థల్లో ప్రవేశాల సమయంలో విద్యార్థులతో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించాలని తెలిపినారు. వ్యక్తిత్వ వికాసానికి విలువల నిర్మాణానికి విద్యార్థులు సేవ క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలతో సరైన మార్గంలో నడిచేలా ఉపద్యాయులు మరియు తల్లి దండ్రులు చొరవ తీసుకోవాలి. పిల్లల ప్రవర్తనలో చదువులో స్నేహ సంబంధాల్లో వచ్చే ఆకస్మిక మార్పులను తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గమనించాలని ఎస్సై అభిలాష్ తెలిపినారు. అసాంఘిక కార్యక్రమాలు జరిగితే పోలీస్ వారికి సమాచారం అందించాలని తెలిపినారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మిక వాడలలో రక్షణ,భద్రతా చర్యలు చేపట్టండి : మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 22.**

**-- రోడ్లపై స్పీడ్ బ్రేకర్స్, బాంబే, పీవీ కాలనీల చుట్టూ రక్షణగా ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలి.**

**-- గ్రీవిన్స్ లో జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేత .**



మణుగూరు ఏరియాలోని సింగరేణి కార్మికులు నివసిస్తున్న కార్మిక వాడలలో పెరుగుతున్న భద్రతా సమస్యలపై సింగరేణి యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఏరియాలోని పివి కాలనీ, స్పెషల్ డి కార్మిక వాడలలో ఆక్రమణలు, అసాంఘిక కార్యకలాపాలు, అధిక వేగంతో వాహనాల సంచారం, శబ్ద కాలుష్యం, విషజంతువుల బెడద వంటి సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ప్రశాంతంగా జీవించే పరిస్థితులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.

కాలనీలలో ఖాళీ స్థలాల ఆక్రమణలను సింగరేణి యాజమాన్యం అరికట్టడంతో పాటు రాత్రి వేళల్లో భద్రతా పర్యవేక్షణను పెంచాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే వాహనాల వేగ నియంత్రణ కోసం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని సూచిం చారు.అలాగే కార్మిక వాడల చుట్టూ రక్షణ గోడలు నిర్మించి పాములు, పందులు, ఇతర జంతువుల సంచారాన్ని నివారించాలని, పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలని ఆమె కోరారు. కార్మికుల సంక్షేమం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సింగరేణి యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ విజ్ఞప్తి చేశారు.

## కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా శెట్టి సుధాకర్ నియామకం.

**జనసముద్రం న్యూస్ కోహెడ జూన్ 22: (కోహెడ ప్రసాదరావు)**



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు గా వింజపల్లి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి సుధాకర్ నియామకం అయ్యారు. సోమవారం ఈ మేరకు పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. హుస్నాబాద్ నియోజక వర్గ శాసన సభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నియమించారు. కాంగ్రెస్ పార్టీలో దశాబ్ద కాలంగా పనిచేస్తున్న పనిచేస్తున్న శెట్టి సుధాకర్ నియామకము పట్ల మండలంలోని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు శు భాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. కాగా తన నియామకం పట్ల సంతోషం కనబరుస్తూ ఎందుకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలం దిస్తానని ఆయన తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధిక నిధులు -- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (జూన్22)**

పెగడపల్లి, జూన్ 22: ధర్మపురి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి ప్రజల అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. పెగడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 68 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ( సి ఎం ఆర్ ఎఫ్ ) చెక్కులు, 9 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు సేవ చేయడం తన ప్రధాన బాధ్యత అని అన్నారు. పేద ప్రజల జీవితాల్లో ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబం కలగంటున్న సొంతింటి స్వప్నాన్ని సాకారం చేయడమే తన లక్ష్యమని, అందులో భాగంగా అర్హులైన నిరుపేదలకు జూలై నెల నాటికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రవాణా సౌకర్యాల కోసం పెగడపల్లి మండలానికి రూ.2.51 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ నిధులతో గ్రామాల మధ్య రోడ్ల నిర్మాణం, మరమ్మతులు చేపట్టి ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తామని చెప్పారు.

అదేవిధంగా, మండల వ్యాప్తంగా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని, రైతులకు నీటి ఇబ్బందులు లేకుండా చేసి వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. సాగునీటి వసతుల విస్తరణతో పెగడపల్లి మండలాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.

## మాదిగ యువతీ యువకులకు అక్షర శాతం పెంచడం కోసం పార్టీ డేస్ గో టు విలేజ్ ప్రోగ్రాం

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 22**



22జూన్ 2026 రోజున వీర్నపల్లి మండలం మేజర్ గ్రామపంచాయతీ గర్జనపల్లిలో కుల బంధువులతోటి యువకులతోటిపద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి పుట్ట రవి మాదిగ పర్యవేక్షణలో గద్దరాశి బగవంతం మాదిగ మండల ఇన్చార్జి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో కానాపురం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూఎస్సీ వర్గీకరణ ఫలాలనుప్రతి ఒక్క మాదిగ బిడ్డలు మంచి సెలవులు చదివి విద్య ఉద్యోగాలలో ముందుకు రావాలని పిలుపునివ్వడం జరిగిందిఅలాగే జులై ఏడున ఎమ్మార్పీఎస్ 32 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం మాదిగ జాతి పెద్ద ఎత్తున పండగ జరుపుకోవాలని పిలుపునిస్తున్నాంఅక్షర శాతంలో తీవ్రంగా వెనుకబడిన కులముగా మాదిగలు ఉన్నారని అందువల్ల మాదిగలకు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి అక్షర శాతం పెంపొందించడం కోసం ప్రతి గ్రామంలో చైతన్య సమావేశాలు నిర్వహించడం జరుగుతుందిమన తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 9% రిజర్వేషన్ ఫలాలను పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించడం జరిగిందిఅందుకని మన మాదిగ బిడ్డలు మంచి చదువులు చదివి ఉద్యోగాలు సాధించాలని ఆర్థిక ఇబ్బందులు కుటుంబ సమస్యలు మొదలగు ఇబ్బందుల వల్ల మాదిగల సరుకు దూరం కావద్దని తెలియజేస్తున్నానుఅత్యంత పేదరికంలో ఉన్న మాదిగలు అభివృద్ధికి రావాలంటే చదువు ఒకటే మార్గం అని తెలియజేస్తున్నాను ఉన్నత చదువుల కోసం అందుబాటులో ఉన్న అన్ని రకాల మార్గాలను ఉపయోగించుకుందాం 30 ఏళ్ల పోరాటం చేసి సాధించిన వర్గీకరణ ఫలాలను ఎన్నుకొని ఉన్నత విద్యారంగంలో ప్రభుత్వ ఉద్యోగంలో మాదిగజాతి గ్రహించాలని పిలుపునిస్తున్నాంఈ కార్యక్రమంలోశంకర్ మాదిగ తిరుపతి మాదిగ శ్రీనివాస్ మాదిగమల్లారంరాజయ్య మాదిగ కుల బాంధవులు విద్యార్థులు యువకులు పాల్గొన్నారు

ఇట్లు

ఖానాపురం లక్ష్మణ్ మాదిగ

జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ పి

సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్

గదరాశి భగవంతశీమాదిగ

మండల ఇంచార్జ్

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యే కూనంనేనికి వినతిపత్రం.

**- కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యతపై, యాజమాన్యం తక్షణ స్పందన చెయ్యాలి.**

**- సేవ్ సింగరేణి దీక్షలో కూనంనేనికి కాంట్రాక్ట్ కార్మికుల కార్మికుల వినతిపత్రం.**



**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 22.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు, అంబేద్కర్ సెంటర్లో "సేవ్ సింగరేణి" ఉద్యమంలో భాగంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరుకాగా, ఏఐటీయూసీ బ్రాంచ్ జనరల్ సెక్రటరీ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యలను వివరిస్తూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం "సమాన పనికి సమాన వేతనం" అమలు చేయాలని, 22 జీవోను వెంటనే అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచి సంక్షేమ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కార్మికుల సమస్యలను పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు ఏ. ప్రవీణ్ కుమార్, ఏఐటియుసి. కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆర్గనైజర్ జి. రాజశేఖర్, కె. శేఖర్‌బాబు, పొదిల వీరబాబు, యు. రమేష్, సమ్మయ్య, అప్పారావు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరై తమ ఐక్యతను చాటిచెప్పారు.

## నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ మంజూరుకై వినతి పత్రం అందజేత.

**వెల్దండ,జూన్, 23(జనసముద్రం న్యూస్)**



నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం కడ్తాల్ మండలంలోని నూతన ఎంపీడీఓ కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మంత్రి నూతన భవన నిర్మాణానికి సానుకూలంగా స్పందించారని గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి రషీద్, పసునోజు పురుషోత్తమాచారి, గుద్దటి కిష్టల్, మసిగుండ్ల వెంకటేష్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాదేపల్లి మల్లయ్య,,మరేపల్లి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ యుయు అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికార యంత్రాంగాన్ని అభినందించిన ప్రధాన కార్యదర్శి అహ్మద్ నదీమ్





**జనసముద్రం న్యూస్ కోహెడ, జూన్ 22: ( కోహెడ ప్రసాదరావు)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా అధికార యంత్రంగాన్ని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రగతి జిల్లా ప్రత్యేక అధికారి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అహ్మద్ నదీమ్ (ఐఏఎస్) అభినందించారు. ఆయన సోమవారం సిద్దిపేట ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద మార్చి 16 నుంచి జూన్ 12 వరకు జిల్లాలో వివిధ శాఖలు అమలు చేసిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటో ప్రదర్శనను ఆయన పరిశీలించి, సంబంధిత శాఖల నివేదికలను పరిశీలించి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న జిల్లా కలెక్టర్ కె. హైమావతిని ప్రత్యేకంగా అభినందించారు.

సమీక్షా సమావేశంలో వైద్య, వ్యవసాయ, విద్య, గ్రామీణ అభివృద్ధి పోలీస్, ఐసిడిఎస్, ఫుడ్ సేఫ్టీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, పంచాయతీ మరియు మున్సిపల్ అధికారులు తమ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాల లక్ష్యాల ప్రగతిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు సమర్పించారు. కార్యక్రమం అమలులో ఎదురైన ఫిర్యాదులు, వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యలు, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక అధికారి వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.ఈ సమీక్షా సమావేశంలో ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అమలుపై ముఖ్యమంత్రి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కార్యక్రమం అమలును పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాకు ఒక రాష్ట్ర స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి, జిల్లాల వారీగా పురోగతిని సమీక్షించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లాలో వార్డు, గ్రామ, మండల సభల ద్వారా దాదాపు 19 వేల ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందనీ ప్రత్యేక టైం బాండ్ తో ప్రణాళిక బద్ధంగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్థానికంగా పరిష్కరించే అవకాశం ఉన్న వాటిని పరిష్కరించి, పై స్థాయిలో మాత్రమే పరిష్కారమయ్యే సమస్యల వెంటనే ఉన్నతాధికారులకు లేదా సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంత మంచి కార్యక్రమం నిర్వహించినప్పుడు కొన్ని సమస్యలు సమస్యలు వచ్చి ఉంటాయని, ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా వ్యవహరించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని, స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం జరిగితే చెడ్డపేరు రావడంతో పాటు అపోహాలు పెరుగుతాయని వాటిని నివారించుటకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో 90% సామాజిక పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించడం జరిగిందని వాటి పరిష్కారానికి 99 రోజుల కార్యక్రమం ద్వారా పొందిన అనుభవాల ఆధారంగా సత్వరంగా పరిష్కరించడంతో పాటు రాబోయే సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. వాటి పరిష్కార స్థితిగతులను రాష్ట్ర స్థాయి అధికారులకు నివేదించాలని, వానాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ మరియు వార్డు సభలలో స్వీకరించిన దరఖాస్తుల స్క్రూటినీ మరియు కంప్యూటరీ కరణ దాదాపు 50% పూర్తయినందున మిగతాది త్వరగా పూర్తి అయ్యేలా రెగ్యులర్గా డిపార్ట్మెంట్ వారిగా చేయాలని అన్నారు.

జిల్లాలో వివిధ శాఖలు సాధించిన పురోగతి, పెండింగ్ సమస్యలపై శాఖల వారీగా సూక్ష్మస్థాయిలో సమగ్ర సమాచారంతో కూడిన బుక్‌లెట్‌ను సిద్ధం చేయాలని సూచించారు. అలాగే జిల్లాలో అమలైన ఉత్తమ కార్యక్రమాలు, విజయగాథలను సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు పంపించడంతో పాటు వాటికి విస్తృత ప్రచారం కల్పిస్తే ఇతర జిల్లాలో కూడా ఆయా విజయగాతులతో స్ఫూర్తిని పొందుతారని అన్నారు.జిల్లా కలెక్టర్ నేతృత్వంలో అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేక అధికారి అభినందించారు. కార్యక్రమానికి సంబంధించిన పూర్తి డాక్యుమెంటేషన్ రూపొందించి, సాధించిన విజయాలతో పాటు ఎదురైన సవాళ్లు, వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యలను కూడా అందులో పొందుపరచాలని సూచించారు. అదేవిధంగా విజయగాథలను సైతం నివేదికలో చేర్చాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయడం మూలంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందనీ, ప్రత్యేక అధికారి సూచనల మేరకు టైం బాండుతో శాపలవారీగా సమస్యల పరిష్కారానికి ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తామని తెలిపారు. పింఛన్ల దరఖాస్తు వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు మంత్రిగారి ఆదేశాల మేరకు చేపడతామని తెలిపారు.

కార్యక్రమం ముగింపులో ప్రత్యేక అధికారి "నషా ముక్త్ భారత్" పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె. హైమావతి ప్రత్యేక అధికారిని చేర్యాల పెయింటింగ్స్ సత్కరించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి, సీపీఓ, అదనపు డిసిపి, ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఏ లు ప్రధాన పాత్ర పోషించాలి.

### ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్.



**పుల్లల చెరువు,జూన్ 23 జనసముద్రం న్యూస్.**

ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో బిఎల్ఏ లు ప్రధాన పాత్ర పోషించాలని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్ అన్నారు.మండలకేంద్రమైన పుల్లల చేరువులోని రైస్ మిల్లు లో వైసిపి బిఎల్ఏ లకు సర్ కార్యక్రమం పై అవగాహన సోమవారం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి.చంద్రశేఖర్ మాట్లాడుతూ,ప్రతి 20 సంవత్సరాలకొకసారి ఈ సర్ కార్యక్రమం జరిగిందని,మళ్లీ ఇప్పుడు కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేయిజ్తుందన్నారు.బిఎల్ఏ లు ఈ కార్యక్రమంపై పూర్తి అవగాహన కలిగివుండాలని,వైసీపీ ఓట్లను కాపాడుకొనుటలో శ్రద్ధ చూపాలన్నారుప్రతి బిఎల్ఏ సమర్ధవంతం గా పనిచేయాలన్నారు.యుద్ధం లో సైనికులు ఎలా పని చేస్తారో,బిఎల్ఏ లు కూడా పార్టీ కోసం కష్టపడి పనిచేయాలన్నారు.పార్టీ పరంగా ఉన్న ఓట్లను తిరిగి ఉంచడం,కొత్త ఓట్లను చేర్చడంలో పూర్తి శ్రద్ధ చూపాలన్నారు.వైసీపీ ఓట్లను తొలగించేందుకు టిడిపి కుయుక్తులు,కుతంత్రాలు పన్నుతుందని,వై సిపి బిఎల్ఏ లు తిప్పికొట్టాలన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పంచాయతీలో వైసిపి పోటీ చేస్తుందని,టిడిపి ప్రలోభాలకు తలోగ్గకుండా,భయపడకుండా ఎదురొడ్డి పోటీచేసి గెలవాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు రాకముందే మండలంలో టిడిపి నాయకులు ఎంపిపి,జడ్పి టిసి పదవుల సీట్లు పంచుకుంటున్నారని,కానీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిపి,జడ్పిటిసి సీట్లను వైసీపీ కైవసం చేసుకుంటుందని కార్యకర్తల హర్షధ్వానాలు మధ్య ప్రకటించారు.సర్ కార్యక్రమం వైసీపీ టాస్క్ ఫోర్స్ సభ్యులు పత్తి.రవిచంద్ర మాట్లాడుతూ,సర్ కార్యక్రమం 2002 లో జరిగిందన్నారు.మండలంలో 53 మంది బిఎల్ఏ లను పార్టీ నియమించిందన్నారు.బిఎల్ఏ లు ఈ కార్యక్రమంపై పూర్తి అవగాహన చేసుకోవాలన్నారు.బిఎల్ వోల వెంట ఉంటూ వైసిపి ఓట్లను కాపాడుకోవాలన్నారు.బిఎల్ఏ లు పార్టీ నాయకులను కలుపుకొని ఉన్న ఓట్లను ఉంచడంలో,కొత్త ఓట్లను చేర్చడం,దొంగ ఓట్లను తీసివేయడంలో బిఎల్ఏ లో పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఎల్ఏ లకు తెలియకుండా బిఎల్ వోలు ఏమీ చేయకూడదన్నారు.పార్టీ ఓట్లను బ్రతికించే బాధ్యత బిఎల్ఏ ల దేనన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు,నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్ల అధ్యక్షులు ఒంగోలు సుబ్బారెడ్డి,మండల బిఎల్ఏ ల అధ్యక్షులు నారు. వెంకట నారాయణరెడ్డి,వైసిపి సీనియర్ నాయకులు భూమిరెడ్డి.సుబ్బారెడ్డి,ఆవుల,కోటీవీరారెడ్డి,లింగంగుంట్ల. రాములు,కొర్లకుంట.జానకిరఘు, కోట్ల.రమణారెడ్డి,జె. వెంకటరెడ్డి,మాజీ సర్పంచ్ ఆవుల.రమణారెడ్డి జి.వెంకటేశ్వర్లు,టి.శరన్ రెడ్డి,కుడుముల. కాశయ్య,దాసి.హనుమంతరావు,వేముల.వెంకటేశ్వర్లు, షే క్.బాజీ,డి.ఖాసీంవలి,వేముల.రమణమ్మ,వివిధ గ్రామాల నాయకులు బియల్యేలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదన్మోహన్, షఫీ నాయక్ ఆధ్వర్యంలో సబ్సిడీ వేరుశనగ కాయలు పంపిణీ..




**లక్కిరెడ్డిపల్లి. జనసముద్రం న్యూస్ జూన్ 22**

లక్కిరెడ్డిపల్లి మండలం చౌటపల్లి గ్రామం ఆర్ బి కే నందు లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ ఆధ్వర్యంలో ఖరీఫ్ సీజన్ కొరకు వేరుశనగ విత్తన కాయలు మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్ తో కలిసి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ కొరకు మండలానికి 1900 క్వింటాల వేరు వేరుశనగ విత్తన కాయలు మండలానికి కేటాయించారన్నారు. రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకాలును తీఎని కార్యాలయంలో చూపించి 3150 విలువగల విత్తన కాయలు 40 శాతం సబ్సిడీతో 1890 రూపాయలకు పొందాలన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల శ్రేయస్సు కొరకు ఎప్పుడు పాటుపడుతుందని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఇటీవల కాలంలో ఖరీఫ్ కొరకు రైతు భరోసాను రైతుల అకౌంట్లులో నేరుగా డబ్బులు జమ చేయడం జరిగిందని రైతులు ఇబ్బంది పడకుండా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతులు పక్షపాతిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు నిల్చారని కొనియాడారు. మండలానికి ఇంకా అవసరమైన వేరుశనగ విత్తన కాయలు రాష్ట్ర రవాణా, యువజన ఏక్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారితో మాట్లాడి ఖరీఫ్ సీజన్ కొరకు అవసరమైన విత్తనాలు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని రైతులకు ఎలాంటి అవసరమైనటువంటి విత్తన కాయలు సరఫరా చేసేటందుకు మంత్రి సోదరులు అధికారులతో మాట్లాడి పంపిణీ చేసేటందుకు సిద్ధంగా ఉన్నారని కావున రైతులు ఆదేర్య పడకుండా ఖరీఫ్ కొరకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఏ . ఓ. రాజకుమారి తో పాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శంకర్, వెంకటేష్, దేవా, ఆర్ బి కే అధికారులు, ఏపీ సీఎన్ఎఫ్ సిబ్బందితోపాటు రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎన్నికలు ఎప్పుడు జరిగిన కాంగ్రెస్ పార్టీకి 100 సీట్లుఖా యం.

### •టిపిసిసి అధ్యక్షులు శ్రీమహేష్ కుమార్ గౌడ్.



**జన సముద్రం న్యూస్ జూన్ 22 బ్యూరో చీఫ్**

తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా100 స్వీట్లు గెలుచుకోవడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణా కార్యక్రమంలో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నట రాజన్స్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి పటిష్టం చేయుటం కోసం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ప్రతిపక్షాలకే తీవ్రంగా మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ మంత్రి కేటీఆర్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని దోచుకున్న విషయం ప్రజలు ఇంకా మరువలేదని, అదేవిధంగా ఓట్ల దొంగతనంతో పాటు ఇతర పార్టీల సీట్లను దొంగిలించటానికి కూడాబిజెపి ప్రయత్నిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం జో దేద్దుల లా కలసి ముందుకు సాగుతున్నాయని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ప్రజారంజక పాలన అందిస్తున్న తమ ప్రభుత్వా నికి పూర్తి ఆదరణ లభిస్తోందని గౌడ్ తెలిపారు. ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ ను ఉద్దేశ పూర్వకంగానే తిరస్కరించారని ఆయన ఆరోపించారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాపు నేతలపై కొత్తపల్లి సుబ్బారాయుడు ఫైర్



**నరసాపురం జూన్ 22 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనంజయ్**

జగన్ హయాంలో కాపులకు 5 శాతం రిజర్వేషన్లను రద్దు చేసినప్పుడు ఎందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న కాపు నేతలు ఎందుకు మాట్లాడలేదని ఆంధ్రప్రదేశ్ కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ప్రశ్నించారు. కాపు సామాజిక వర్గ హక్కులు, సంక్షేమం విషయంలో కొందరు నాయకులు ఇప్పుడు మాట్లాడుతున్నారని, అయితే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హయాంలో కాపులకు కల్పించిన 5 శాతం రిజర్వేషన్లు రద్దు చేసినప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న కాపు నేతలు ఎందుకు నోరు మెదపలేదని ఆంధ్రప్రదేశ్ కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు విమర్శించారు. ప్రస్తుతం రాజకీయ ప్రయోజనాల కోసం కాపు సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం కాపుల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని, కాపు యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. కాపు సంక్షేమానికి సంబంధించి గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రజలు గమనించారని, అందుకే ఎన్నికల్లో తగిన తీర్పు ఇచ్చారని అన్నారు.

కాపు సమాజ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కాపు నేతలు రాజకీయాలకు అతీతంగా సమాజ ప్రయోజనాల కోసం పని చేయాలని కొత్తపల్లి సుబ్బారాయుడు పిలుపునిచ్చారు.

## ఎస్ ఐ ర్ కార్యక్రమంలో పాల్గొన్న యనమల మదన్ మోహన్





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 22**

వోటర్ ఎన్యుమరేషన్ (ుు×=) కార్యక్రమంలో భాగంగా... ఈ రోజు స్థానిక లక్కిరెడ్డిపల్లి పాత పెట్రోల్ బంక్ ఏరియా బూతు నెంబర్:16 మరియు దప్పేపల్లి గ్రామం బూతు నెంబర్:4,5 లలో పర్యటించి, బి ల్ ఓ లు మరియు బి ల్ ఏ లతో కలిసి ఓటరు నమోదు ప్రక్రియను పర్యవేక్షించిన స్థానిక మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్

ఈ కార్యక్రమంలో బి ల్ ఓ లు కండే వెంకోజీ రావు, వెంకటరమణ, కృష్ణవేణి, బి ల్ ఏ లు నాగిరెడ్డి యాదవ్, కొండూరు పృధ్వీరాజ్, తమ్మిశెట్టి రమేష్,మద్దిరేవుల సింగిల్ విండో అధ్యక్షుడు బత్తిన దేవేందర్ రెడ్డి సీనియర్ నాయకులు యాగంటి పాపయ్య మండల ప్రధాన కార్యదర్శి అమీర్ భాష, హాస్పిటల్ కమిటీ సభ్యులు కొండూరు వెంకటరామరాజు,మాజీ సర్పంచ్ కేశవయ్య, సుబ్బయ్య,రెడ్డప్ప రెడ్డి, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, ఆనంద్, కృష్ణమోహన్ రెడ్డి, డీలర్ అన్వర్ భాష,రామాంజనేయులు, నెంబర్ ఓబులేసు,నాగముని,తుమ్మల మల్లికార్జున,అశోక్, యోగాంజిల్ రెడ్డి,తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య, వెంకటనారాయణ, బీద గాని రమణయ్య, రవి ఆచారి, జయరామిరెడ్డి, మురళి రెడ్డి,చింతకుంటపల్లి బాబు,ఓమేష్ రెడ్డి,కిరణ్, పూజల ఆదిరెడ్డి,రిజ్వాన్, మహమ్మద్ అలీ, ముక్తార్ అహ్మద్,మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారులి

## మద్దిరేవుల సచివాలయం నందు సబ్సిడీ వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసిన టిడిపి నాయకులు



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 22**

లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం నందు సోమవారం ఉదయం అగ్రికల్ అగ్రికల్చర్ అసిస్టెంట్ మల్లికార్జున తో కలసి కూటమి ప్రభుత్వం రైతులకు ఇస్తున్న సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను పంపిణీ చేసిన టిడిపి నాయకులు వారు మాట్లాడుతూ మద్దిలేవుల రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు రైతులు పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకొని ర్ బి కె కార్యాలయంలో చూపించి 3150 విలువగల విత్తన కాయలను 40% సబ్సిడీతో 1890 రూపాయలు చెల్లించి తీసుకువెళ్లచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో కావలి ఆంజనేయులు, వివేకానంద రెడ్డి,జయరాజు గంటా వెంకటకృష్ణ, భాస్కర్ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు వట్టికాళ్ల వెంకటరమణ జానకిదు నాగసాయి, జానకి బాలు, కావలి చిన్నారెడ్డి, కావాలి రామకృష్ణ ప్రభుదాసు, చిన్న ఆంజనేయులు, శివశంకర రైతులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన శ్రీ కుంకుళ్ళమ్మ 23వ వార్షికోత్సవ వేడుకలు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 22 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన శ్రీ కుంకుళ్ళమ్మ అమ్మవారి దేవాలయంలో, అమ్మవారి 23వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. 2003వ సంవత్సరంలో ప్రతిష్టించబడిన ఈ ఆలయంలో ఏటా నిర్వహించే వార్షికోత్సవాలను ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం గణపతి పూజ, పుణ్యాహవాచనం, ఋత్వికరణ, అజిస్త్రా ఆరాధన, మృచ్ఛుగ్రహణం మరియు అంకురార్పణ వంటి కార్యక్రమాలను వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.అమ్మవారి వార్షికోత్సవం సందర్భంగా ప్రతి ఏటా మూల మంత్రములతో పురస్చరణ మరియు విశేష హోమాలు నిర్వహించడం ఆనవాయితీ అని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ పవిత్రమైన ఉత్సవాలు జూన్ 24, 2026 వరకు కొనసాగుతాయని, భక్తులందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఈవో వేంద్ర త్రినాథరావు కోరారు.

## అయ్యా నా మార్క్ లిస్టులు ఎవరికైనా దొరికితే తెచ్చివ్వండి

### ఆవుల వంశీ



**లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 22**

అయ్యా మాది లక్కీరెడ్డిపల్లి మండలం మద్దిరెవుల గ్రామం నెహ్రూ నగర్ లో నివసిస్తువున్నాను మా నాన్న పేరు ఆవుల ఆంజనేయులు అమ్మ పేరు ఆవుల కుమారి నేను రాయచోటి సి ర్ రెడ్డి కాలేజ్ లో డిగ్రీ చదువు తున్నాను శుక్రవారం రోజు కాలేజ్ కీ వెళ్తున్న సమయంలో నా 10వ తరగతి, ఇంటర్ మార్క్ లిస్టులు పాస్ స్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ లు పోయాయి నేను లక్కీరెడ్డి పల్లి బస్ స్టాప్ నుండి బస్సులో రాయచోటి బస్ స్టాండ్ లో దిగి చూసుకోగ కవర్ పోయింది రాయచోటి బస్టాండు, నేను వెళ్లిన బస్సు, లక్కిరెడ్డిపల్లె పరిసర ప్రాంతాల్లో వెతికాను అయినా కనిపించలేదు ఎవరికైనా దొరికి ఉంటే ఈ వార్త చూసి నా సెల్ నెంబర్ 9666452516 మా నాన్న నంబర్ 6304642887 నంబర్లకి ఫోన్ చేయగలరు

# సీఎం విజయ్ బర్త్‌డే.. సినీ, రాజకీయ ప్రముఖుల విషెస్




**తమిళనాడు రాజకీయాల్లో ప్రభంజనం సృష్టిస్తూ ఎన్నికల్లో పోటీచేసిన తొలిసారే విజయాన్ని సాధించారు విజయ్. ముఖ్యమంత్రి హోదాలో నేడు ఆయన పుట్టినరోజు సెలబ్రేట్ చేసుకుంటున్నారు. దీంతో సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఆదివారం రాత్రి శివకాశిలో గంటసేపు బాణాసంచా కాల్చి అభిమానులు సందడి చేశారు.**

» **తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. మీరు దీర్ఘాయుష్షుతో జీవించాలని ప్రార్థిస్తున్నాను" – ప్రధాని మోదీ**

» విజయ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. అన్ని ప్రయత్నాలలో మీరు విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. తమిళ ప్రజల హక్కులు, గౌరవం, ఆకాంక్షలను పరిరక్షించడంలో, రాష్ట్ర ప్రగతి కోసం కలిసి పనిచేయడంలో నేను మీకు అండగా నిలుస్తాను" – కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ

» విజయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నా. మీరు చేపట్టే అన్నీ ప్రయత్నాల్లో విజయం సాధించాలని.. ప్రజలకు ఇలానే సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నా" – ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

» విజయ్ మీరెప్పుడూ ఆరోగ్యంతో ఉండాలని.. ప్రజలకు సేవను కొనసాగించడానికి అవసరమైన శక్తిని పొందాలని కోరుకుంటూ.. పుట్టినరోజు శుభాకాంక్షలు" – తమిళనాడు మాజీ సీఎం స్టాలిన్

» కోట్ల మంది ప్రేమను సొంతం చేసుకున్న తమ్ముడు విజయ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు" – నటుడు కమల్ హాసన్

» హ్యాపీ బర్త్‌డే విజయ్ సర్. ఈ సంవత్సరమంతా మీకు అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నా" – నటి నయనతార

» నా సోదరుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు" – నటి ఖుష్బూ


# పవన్ కల్యాణ్‌ను కలిసిన దర్శకుడు మెహర్ రమేశ్






దర్శకుడు మెహర్ రమేశ్.. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిశారు. త్వరలో జరగనున్న తన (Mehar Ramesh) కుమార్తె వివాహానికి హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్న దర్శకుడు.. ఎన్నేళ్లయినా పవన్‌తో తన బంధం శాశ్వతమని పేర్కొన్నారు."కొన్నేళ్ల క్రితం విజయవాడలో జరిగిన నా పెళ్లికి పవన్ వచ్చి నన్ను ఆశీర్వదించారు. ఈరోజు నేను విజయవాడ వచ్చి నా కుమార్తె పెళ్లికి పవన్‌ను ఆహ్వానించాను. ఇది నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. కాలం మారుతుంది.. తరాలు మారతాయి.. కానీ మా సోదర బంధం శాశ్వతం" అంటూ పంచుకున్న ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఏపీ రాష్ట్ర ఫిల్మ్, టీవీ, థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్‌గా ఇటీవల ఏపీ ప్రభుత్వం మెహర్ రమేశ్‌ను నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన మెహర్ రమేశ్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## విజయ్ మాల్యా పాత్రలో అర్జున్ రామ్‌పాల్






మన దేశంలోని బ్యాంకులకు దాదాపు రూ.9 వేల కోట్ల మేర రుణాల ఎగవేత కేసులో నిందితుడిగా ఉన్న వ్యాపారవేత్త విజయ్ మాల్యా పాత్రలో ప్రముఖ బాలీవుడ్ నటుడు అర్జున్ రామ్‌పాల్ నటించబోతున్నట్లు కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. 'బిలియనీర్' పేరుతో రూపొందనున్న వెబ్ సిరీస్‌లో ఆయన విజయ్ మాల్యాగా కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.తాజాగా ఈ వెబ్ సిరీస్ నిర్మాత ప్రభ్‌లీన్ సంధు దీనిపై స్పష్టతనిచ్చారు. 'బిలియనీర్'లో విజయ్ మాల్యా పాత్ర లేదని, అయితే ఆయన జీవితం ఆధారంగా ఓ పాత్రను తీర్చిదిద్దినట్లు ఆమె చెప్పారు. అందులో అర్జున్ రామ్‌పాల్ నటిస్తారని స్పష్టం చేశారు. 'దురంధర్'లో తన నటనతో ప్రేక్షకులను విశేషంగా అలరించిన అర్జున్ రామ్‌పాల్‌తో కలసి పనిచేసేందుకు తాము ఆసక్తితో ఎదురుచూస్తున్నట్లు ప్రభ్‌లీన్ చెప్పారు. ఈ సిరీస్‌కు హన్సల్ మెహతా, రాబీ గ్రేవాల్ దర్శకత్వం వహించనున్నారు.

## బాలకృష్ణ సినిమా ప్రారంభోత్సవం .. అతిథులు ఎవరంటే!




బాలకృష్ణ (Balakrishna) కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'చీదీఖ 112'గా ప్రచారంలో ఉంది. ఈ సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. తాజాగా ఆ వివరాలను చిత్రబృందం పంచుకుంది. జూన్ 25న వెంకటపాలెంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ సినిమా ప్రారంభోత్సవం జరగనుంది. ముఖ్య అతిథులుగా మంత్రులు నారా లోకేశ్ (Nara Lokesh), కందుల దుర్గేశ్ హాజరుకానున్నారు.మే నెలలో ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. "అధికారానికి ఉద్దేశం తోడైతే.. అది ఉద్యమంగా మారుతుంది" అనే పవర్‌ఫుల్ కొటేషన్‌తో టీమ్ దీనిపై అంచనాలు పెంచేసింది. కొరటాల శివ మార్కు సామాజిక సందేశంతో పక్కా మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా ఈ సినిమా ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బాలయ్య.. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమాలో (చీదీఖ 111) నటిస్తున్నారు. 'వీరసింహారెడ్డి' తర్వాత బాలకృష్ణ – గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. కాజల్ కథానాయికగా నటిస్తుండగా.. మంచు మనోజ్ ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. ఈ రెండు సినిమాలను బాలకృష్ణ ఒకేసారి పూర్తి చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# 'కాక్‌టైల్ 2'.. తొలి వీకెండ్‌లోనే భారీ వసూళ్లు




హోమీ అదజానియా దర్శకత్వంలో బాలీవుడ్ హీరో షాహిద్ కపూర్ , తారలు రష్మిక, కృతి సనన్ ) ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కాక్‌టైల్ 2'. ఈ సినిమా జూన్ 19న విడుదలై బాక్సాఫీస్ వద్ద జోరు కొనసాగిస్తోంది. తొలి వీకెండ్‌లోనే రూ.50 కోట్ల మార్క్‌ను దాటేసింది. ఈ వారాంతంలో పెద్ద హిందీ సినిమాలేవీ విడుదల కాకపోవడంతో 'కాక్‌టైల్ 2'కు పోటీ లేదు. దీంతో మెట్రో నగరాలు, అర్బన్ సెంటర్లలో యువత పెద్ద సంఖ్యలో థియేటర్లకు వచ్చారు. సినీ విశ్లేషకుడు తరణ్ ఆదర్శ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. "2026లో విడుదలై తొలి వీకెండ్‌లో రూ.50 కోట్లు దాటిన హిందీ సినిమాలు వేళ్లపై లెక్కపెట్టినన్ని మాత్రమే ఉన్నాయి. వాటిలో 'కాక్‌టైల్ 2' ఒకటిగా నిలిచింది. చజశీఎనీఖఅశ్రీ2 తొలి వీకెండ్‌లోనే హాఫ్ సెంచరీ కొట్టింది. శని, ఆదివారాల్లో భారీ వసూళ్లు రాబట్టింది. యువత ఈ సినిమాను మనస్ఫూర్తిగా ఆదరించారు. శుక్రవారం రూ.14.10 కోట్లు, శనివారం రూ.17.15 కోట్లు, ఆదివారం రూ.18.85 కోట్లు వసూలు చేసింది" అని ఆయన 'ఎక్స్' వేదికగా తెలిపారు.

## Mega 158.. ఫుల్ స్వింగ్‌లో చిరు -బాబీ మూవీ






అగ్ర కథానాయకుడు చిరంజీవి ఫుల్ జోష్‌లో ఉన్నారు. ఆయన సినిమా మొదలు పెట్టడమే ఆలస్యం పరుగులు పెట్టిస్తున్నారు. చిరు కీలక పాత్రలో బాబీ దర్శకత్వంలో ఓ మూవీ రూపొందుతున్న సంగతి తెలిసిందే. చవీవస్త్రుు158 (వర్కింగ్ టైటిల్)గా రానున్న ఈ మూవీ షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇటీవలే పొల్లాచ్చిలో కీలక షెడ్యూల్‌ని పూర్తి చేసుకుంది. సోమవారం నుంచి హైదరాబాద్‌లో కొత్త షెడ్యూల్ మొదలైంది. చిరుతో పాటు ప్రధాన తారాగణంపై కీలక టాకీ పార్ట్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ క్రమంలో పొల్లాచ్చి షెడ్యూల్‌లో షూటింగ్‌కు సంబంధించిన విశేషాలతో కూడిన వీడియోను చిత్ర బృందం పంచుకుంది. అక్కడ కొంత టాకీతో పాటు, యాక్షన్ సీక్వెన్స్ కూడా తీసినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది.'వాల్తేరు వీరయ్య' విజయం తర్వాత చిరు – బాబీ నుంచి వస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. దీనికి తగ్గట్లే ఈసారి ఓ చక్కటి భారీ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని ముస్తాబు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో చిరు రెండు కోణాల్లో సాగే పాత్రలో అలరించే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రానికి సంగీతం తమన్, ఛాయాగ్రహణం విజయ్ కార్తీక్ కన్నన్ అందిస్తున్నారు.

## వెండి తెరకు '1965 వార్ హీరో' జీవిత కథ



బాలీవుడ్‌లో మరో యుద్ధవీరుడి జీవిత కథ(Biopic) తెరకెక్కనుంది. 1965 నాటి యుద్ధంలో పాకిస్థాన్‌పై భారత్ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించి, ప్రతిష్ఠాత్మక పద్మవిభూషణ్ పురస్కారాన్ని అందుకున్న లెఫ్టినెంట్ జనరల్ హర్‌బక్ష్ సింగ్ జీవితం ఆధారంగా ఓ చిత్రం రానుంది. ప్రఖ్యాత నిర్మాణ సంస్థ జేపీ ఫిలింస్ బ్యానర్‌పై నిధి దత్తా దీన్ని నిర్మించనున్నారు. అయితే, ఈ చిత్రంలో ప్రధాన పాత్ర పోషించే నటుడితో పాటు ఇతర తారాగణం వివరాలు తెలియాల్సి ఉంది. తమ సంస్థ నుంచి మరికొన్ని ఆసక్తికరమైన చిత్రాలను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు నిధి తెలిపారు.సన్నీ దేవోల్ కథానాయకుడిగా జనవరిలో విడుదలైన 'బోర్డర్ 2' విజయం సాధించిన సంగతి తెలిసిందే. దానికి సీక్వెల్‌గా 'బోర్డర్ 3'ని నిర్మించనున్నట్లు నిధి తెలిపారు. వీటితో పాటు ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత వాయుసేన ప్రదర్శించిన తెగువను కళ్లకు కట్టేలా మరో సినిమాను రూపొందించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఇవే కాకుండా ట్రెజర్ హంట్ నేపథ్యంలో ఓ సినిమాను మూడు భాగాలుగా తీసుకురానున్నట్లు తెలిపారు. జేపీ ఫిలింస్ బ్యానర్ వ్యవస్థాపకులైన తన తాత ఓపీ దత్తా జీవితం ఆధారంగా ఓ డిజిటల్ సిరీస్‌ను తెరకెక్కించనున్నట్లు నిధి పేర్కొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో “ప్రికాస్ట్“ ప్రహరీ గోడ నిర్మాణానికి “సర్వే“

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూన్ 22:**



మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రికాస్ట్ ద్వారా ప్రహరీ గోడ నిర్మాణానికి సర్వే చేసి నివేదికను సమర్పించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఇటీవల మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కు మౌఖిక సూచనలు ఇచ్చిన నేపథ్యంలో మెట్ పల్లి మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస గౌడ్ సహకారంతో కళాశాలలో మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్నలతో పాటు స్థానిక మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది సృజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కళాశాలలో ఒక్కొక్క అడుగునకు 60 రూపాయల అంచనా వ్యయంతో మొత్తం 3488 అడుగుల పొడవుతో,6 అడుగుల ఎత్తుతో “ప్రికాస్ట్“ ద్వారా ప్రహరీ గోడను నిర్మించటానికి దాదాపు 2 లక్షల 9 వేల 280 రూపాయల ఖర్చు అవుతుందని,దానికి సీనరేజ్ ఛార్జీలు, డీ ఎం ఎఫ్ టీ, ఎస్ ఎం ఈ టీ, పర్మిట్ ఫీజు వంటి అన్ని రకాల పన్నులు కలిపి మొత్తం 2 లక్షల 60 వేల రూపాయలు ఖర్చు అవుతుందని మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ నాగేశ్వర్ రావు సమక్షంలో ఇంజనీరింగ్ సిబ్బంది అంచనా వేశారు. ఈ అంచనా వ్యయం కాపీని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమర్పించామని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య తెలిపారు.సర్వేకు సహకరించిన మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రీకాస్ట్ తో నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి,విద్యార్థుల కష్టాలను తొలగించాలని కళాశాల ప్రిన్సిపాల్ జగిత్యాల జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

# స్పందించిన అధికారులు.. పాఠశాల వద్ద చెత్త తొలగింపు

## విద్యాలయమా? వృద్ధాల నిలయమా?.

ద్వారకాతిరుమల జడ్.పి.హెచ్.ఎస్ గేట్ ముందు ఇదే దుస్థితి.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 21**

చదువుల సరస్వతి కొలువుదీరాల్సిన పాఠశాల ఆవరణ.. నేడు వ్యర్థాలకు నిలయంగా మారింది.ద్వారకాతిరుమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన గేట్ వద్ద ప్లాస్టిక్ బాటిళ్లు, మద్యం సీసాలు కుప్పలుగా పేరుకుపోయాయి. విద్యార్థుల భవిష్యత్తుకు పునాది పడాల్సిన చోట, ఇలాంటి అపరిశుభ్రమైన వాతావరణం ఉండటం దారుణం. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, తల్లిదండ్రులు నిత్యం ఈ




అసహ్యకరమైన దృశ్యాలను చూస్తూ లోపలికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.మద్యం సీసాల ఉనికి విద్యార్థులపై చెడు ప్రభావం చూపుతుందని, విద్యార్థుల రక్షణ, ఆరోగ్యం విషయంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.పరిశుభ్రతను పాటించాల్సిన బాధ్యత కలిగిన పంచాయతీ అధికారులు వెంటనే స్పందించాలి. పాఠశాల గేట్ వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించి, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 22 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల జడ్పీహెచ్ఎస్ పాఠశాల ముందు నెలకొన్న అపరిశుభ్రతపై ‘జనసముద్రం’న్యూస్ ప్రచురించిన కథనంపై అధికారులు సానుకూలంగా స్పందించారు. “ద్వారకాతిరుమల విద్యాలయమా? లేక వ్యర్థాల నిలయమా?“ అనే శీర్షికతో ఈ నెల 22న ప్రచురితమైన కథనంపై పంచాయితీ అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. కథనం ద్వారా సమస్య వెలుగులోకి రావడంతో, వెంటనే స్పందించిన పంచాయితీ సిబ్బంది పాఠశాల గేటు ముందు పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించారు.పాఠశాల పరిసరాల్లోని డ్రైనేజీల పూడికలను కొన్ని చోట్ల తొలగించి, మురుగునీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చర్యలు చేపట్టారు.

ప్రస్తుతం అధికారులు చేపట్టిన పనులపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అయితే, ఇంకా కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలు




అలాగే ఉన్నాయని, వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించాలని కోరుతున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# చిన్న వెంకన్న హుండీ లెక్కింపు.

## ఆదాయం రూ. 1.70 కోట్లు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 22 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం అధిక మొత్తంలో లభించింది.హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు ప్రమోద కళ్యాణ మండపంలో అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ ఆలయ అధికారులు హుండీలను సోమవారం తెరిచి లెక్కించారు. గడిచిన 14 రోజులకు రూ.1,70,53,076/- బంగారం 0.147 గ్రాములు, వెండి 2.510 కేజీలు శ్రీవారి కానుకలుగా వచ్చాయన్నారు. చెల్లని పాత రూ. 2000/-(3)పాత రూ.500 (3నోట్లు) చెల్లని రూ. 6,500/- నోట్లతో పాటు 13 పలు విదేశీ కరెన్సీలు వచ్చాయని ఈవో వెంద్ర త్రినాథరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆర్ వి .చందన ,ఏఈవోలు, సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది , ద్వారకాతిరుమల ఎస్సై టి.సుధీర్, పోలీస్ సిబ్బంది,సేవాదళం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పఠన సామర్థ్యాన్ని పెంచాలి

## - ఎంఈఓ లు వీర శేఖర్ డాక్టర్ బ్రహ్మయ్య





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 22:**

విద్యార్థులలో పఠన సామర్థ్యాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారులు వీరశేఖర్, డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య అన్నారు. సోమవారం ఒంటిమిట్ట మండల పరిధిలోని సర్కారు పాఠశాలలైన గొల్లపల్లి ప్రాథమిక పాఠశాలను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెన్న పేరూరు ను వీర శేఖర్ తనిఖీ నిర్వహించగా, నరవకాటుపల్లి, అరుంధతి కాలనీ, భోగేపల్లి ప్రాథమిక పాఠశాలలను బ్రహ్మయ్య తనిఖీ నిర్వహించారు. గొల్లపల్లి మరియు పెన్న పేరూరు పాఠశాలలోని విద్యార్థుల పఠనాశైలిని, రెడీనెస్ ప్రోగ్రామును పరిశీలించి విద్యార్థులకు తమ సూచనలు అందజేశారు.

పెన్న పేరూరు పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని



పరిశీలించారు. విద్యార్థులకు పౌష్టికాహారమైన భోజనం అందుతుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఇంగ్లీష్ పాఠ్య పుస్తకాన్ని చదివించారు. విద్యార్థులలో అక్షరజ్ఞానం గుర్తింపును పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు అందజేశారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50% రాయితీ కల్పించాలి

**- టియూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్ష కార్యదర్శులు డా: బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్.**

**- ప్రజావాణి కార్యక్రమంలో వినతి**

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మహమ్మద్ అఫ్రోజ్ జూన్ 22 మెట్ పల్లి:**

జర్నలిస్టుల పిల్లలకుప్రైవేట్ విద్యాసంస్థల్లో 50% రాయితీ కల్పించాలని కోరుతూ జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) పక్షాన సోమవారం ప్రజావాణిలో రెవెన్యూ డివిజన్ అధికారి కి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన రెవెన్యూ డివిజన్ అధికారి జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ ఇవ్వాలని పట్టణం లోని ప్రైవేటు విద్యాసంస్థలను ఆదేశించాలనీ డిఈవో రాము వినతి పత్రాన్ని పంపించారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డా : బూరం సంజీవ్,మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో కాలం గడుపుతున్నారన్నారు.

జర్నలిస్టు వృత్తినే సామాజిక సేవగా భావిస్తూ పనిచేస్తున్న చాలామంది జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన



వ్యక్తం చేశారు.

జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించడానికి ప్రైవేట్ విద్యా సంస్థలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జంగం విజయ్, మహమ్మద్ అఫ్రోజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఓంకారి శ్రీనివాస్,



బొల్లం రాజు,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, ఎండి అభిద్, శశి కుమారు, అమ్ముల ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**- రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 10,700 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలి**

**- పేపర్ల ప్రకటనలకే పరిమితమైన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు**

**- కోర్స్ పూర్తి చేసుకున్న సర్టిఫికెట్లు అందక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు**

**- కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ తో సంబంధం లేకుండా తక్షణమే సర్టిఫికెట్లు అందజేయాలి**

**- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భిక్షాటన చేస్తూ ఉరవకొండ పట్టణంలో నిరసన**




**జన సముద్రం న్యూస్, ఉరవకొండ, జూన్ 22**

రాష్ట్రవ్యాప్తంగాపెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు స్కాలర్షిప్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం లో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లాఅధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతురాయడు కుల్లాయిస్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేస్తాం మన ప్రభుత్వం ప్రతి అకాడమీ క్లియర్ మొదటి లోనే కళాశాలల ఖాతాలలో జమ చేస్తామని హామీ ఇచ్చి నేటికీ రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుకున్న విద్యార్థులకు దాదాపు పదివేల 700 కోట్ల బకాయిలు పెండింగ్లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు ప్రతి అసెంబ్లీ సమావేశాలలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ఫీజు రియంబర్స్మెంట్ విడుదలు చేస్తామని ప్రకటిస్తున్నారు కానీ విద్యార్థుల ఖాతాలలో అవి జమ కాకుండా కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమయ్యాయి అని పేర్కొన్నారు.

రాష్ట్రంలో విద్యార్థుల ఫీజుల బకాయిలు 10,700 కోట్లు చెల్లించాలి..గత, ప్రస్తుత విద్యా సంవత్సరాలకి కలిపి మొత్తం 9 క్వార్టర్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు 6,300 కోట్లు విడుదల చేయాలి.గత రెండేళ్ల నుండి 2,200 కోట్ల రూపాయిలు స్కాలర్ షిప్ బకాయిలు చెల్లించలేదు..2026-27 బడ్జెట్ లో ఫీజుల పథకానికి 2,766 కోట్లు మాత్రమే కేటాయించారు. ప్రతీ ఏడాది ఫీజుల పథకానికి 3,900 కోట్లు కేటాయించాలి.వసతి దీవెన పథకం ద్వారా జగన్ హయాంలో ఐటీఐ విద్యార్థులకి 10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకి 15 వేలు, ఇంజనీరింగ్, మెడిసిన్, డిగ్రీ విద్యార్థులకు 20 వేలు చెల్లించారు.బడ్జెట్ రిలీజ్ ఆర్డర్ శ్రీశ్రీ 1200 కోట్లు కేటాయించి కేవలం 600 కోట్లు మాత్రమే విడుదల చేసిన కూటమి సర్కారు. రాష్ట్రంలో 11 లక్షల మంది ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, మెడిసిన్ విద్యార్థుల్ని ఫీజుల పథకానికి దూరం చేస్తున్న కూటమి సర్కార్ అని మండిపడ్డారు తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న అమ్మబడి పథకం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు..

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు జిల్లా ఆఫీస్ బేరర్స్ నరసింహ యాదవ్ వెంకట్ నాయక్ మంజునాథ్ చందు నాయకులు రాజు రాజేష్ హరికృష్ణ కరుణాకర్ మన్సూర్ సిద్ధిక్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అండగానిలిచిన బలభద్రపురం వైఎస్సార్‌సీపీ నాయకులు

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రి దుర్గారెడ్డి జూన్:22**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తి మండలం లక్ష్మీనరసాపురం గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన ఓ నిరుపేద కుటుంబానికి బలభద్రపురం గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అండగా నిలిచారు.

బలభద్రపురం గ్రామానికి చెందిన కడియాల దుర్గారావు కుమార్తె వెంకటలక్ష్మి కుటుంబం లక్ష్మీనరసాపురంలో నివాసం ఉంటుండగా, ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో వారి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఉన్న గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులు, ఇతర సామాన్లు అగ్నికి ఆహుతై కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడింది. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఆ కుటుంబం ఒక్కసారిగా సర్వస్వం కోల్పోవడంతో విషాదంలో మునిగిపోయింది.

ఈ విషయం తెలుసుకున్న బలభద్రపురం గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు స్థానిక ఎంపీటీసీ-1





సబ్బేళ్ళ సుజాతావీరరాఘవరెడ్డి చొరవ తీసుకుని మిగిలిన నాయకులుకు, కార్యకర్తలుకు తెలియజేసి అందరి సహకారంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ వంతు సహాయంగా 25 కిలోల బియ్యంతో పాటు నగదు సహాయం కూడా అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో బాధిత కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అలాగే సమాజంలోని దాతలు, ప్రజలు కూడా తమకు తోచిన విధంగా సహాయం అందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో ముందుకు వచ్చి సహాయం చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను, గ్రామస్తులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని బాధితురాలు వెంకటలక్ష్మి కుటుంబానికి ధైర్యం చెప్పారు. కష్టకాలంలో అండగా నిలిచిన వారందరికీ బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# మాచర్ల పట్టణం లో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ కేర్ “సర్“ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 22;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “సర్“ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంభోజు వేణు పాల్గొని ఇంటింటికీ తిరిగి సర్ ప్రోగ్రాం సంబంధించిన ఫారాలను అందజేశారు.

సచివాలయం ఉద్యోగి కూడా వేణు తోపాటు పాల్గొన్నారు.





# మంత్రి పార్ధసారథిని కలిసిన సీఎల్ వెంకట్రావు.



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గ ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.22.**

రాష్ట్ర గహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్ధసారథిని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ సీఎల్ వెంకట్రావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్ధసారథిని దుశ్శాలువాతో సన్మానించిన ఆయనకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. డాక్టర్ సీఎల్‌తో పాటు పాపయ్య ఉన్నారు.

## శంకుస్థాపన కార్యక్రమానికి ఎంపీ ని ఆహ్వానించిన టీడీపీ నాయకులు







**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 22;**

ఈనెల 24వ తేదీన మాచర్ల పట్టణంలో జరిగే వెంకటేశ్వర స్వామి గుడి ముందు శ్రీ గరుడ మరియు శ్రీ ఆంజనేయ స్వామివారి 20 అడుగుల విగ్రహాల శంకుస్థాపన కార్యక్రమానికి నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలను మాచర్ల టీడీపీ నాయకులు ఆహ్వానించటం జరిగింది.

ఈ ఆహ్వాన కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, ఉప్పుతోళ్ళ శ్రీను (కొట్టు శీను),దేరంగులచెన్నకేశవులు,మంజుల శ్రీను, ఉప్పుతోళ్ళ పెద్ద ఏడుకొండలు, దేరంగుల కాశయ్య పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యకరమైన జీవనశైలి

## సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం






**జనసముద్రం న్యూస్,జ్ఞానాపురం,విశాఖపట్నం, జూన్ 23, 2026**

"ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి యోగా" అనే ఇతివృత్తంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న విశాఖపట్నంలోని బీచ్ రోడ్‌లో గల ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, జిల్లా అధికారులు, జీవీఎంసీ సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, బ్యాంకు సిబ్బంది, పోర్టు, నౌకాదళం, వైద్య శాఖ ప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ కార్యక్రమ అధికారులు డా. కె. మాణిక్య కుమారి మరియు డాక్టర్ ఈ. హరిణి ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు నిర్వహించిన సామూహిక యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థినులు వృక్షాసనం, తాడాసనం, త్రికోణాసనం, ఉత్కటాసనం తదితర యోగాసనాలను ప్రదర్శించి యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని చాటిచెప్పారు. కార్యక్రమమంతా వారు ఉత్సాహంగా, క్రమశిక్షణతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సింహాచలం, కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ, వైస్ ప్రిన్సిపాల్ డా. సిస్టర్ హేమ, సిస్టర్ మేరీ మరియు అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకుల చురుకైన భాగస్వామ్యాన్ని అభినందించారు. యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించడంతో పాటు యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంలో ఈ కార్యక్రమం విజయవంతమైంది.

# ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల భారం తల్లిదండ్రులపై పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడి

**జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రి దుర్గారెడ్డి, జూన్:22**




తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి సంవత్సరం ఫీజులను పెంచుతూ, ట్యూషన్ ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫాంలు, రవాణా, ప్రత్యేక తరగతుల పేరుతో అదనపు రుసుములు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పిల్లల భవిష్యత్తు కోసం తప్పనిసరి పరిస్థితుల్లో అధిక ఫీజులు చెల్లించాల్సి వస్తోందని పలువురు తల్లిదండ్రులు పేర్కొన్నారు. కొంతమంది అప్పులు చేసి ఫీజులు చెల్లిస్తున్న పరిస్థితి నెలకొన్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

అధిక ఫీజుల కారణంగా మధ్యతరగతి, పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, విద్యను వ్యాపారంగా మార్చకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలల ఫీజులపై ప్రత్యేక కమిటీతో విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**తల్లిదండ్రుల డిమాండ్లు:**

ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులపై ప్రభుత్వ పర్యవేక్షణ పెంచాలి.

అదనపు రుసుముల వసూళ్లను అరికట్టాలి.

ఫీజుల వివరాలను బహిరంగంగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలి.

నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు చేపట్టాలి.

విద్య అనేది సేవ కావాలి కానీ వ్యాపారం కాకూడదు అంటూ తల్లిదండ్రులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు..

# యోగా తో మానసిక ఒత్తిడి తొలగిపోతుంది : నవులూరి శివారెడ్డి



నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జూన్ 22;**

యోగాను ప్రతి ఒక్కరూ జీవితంలో ఓ భాగం చేసుకోవాలని అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ యోగా, ప్రాణాయామం, మెడిటేషన్ చేసి మహానుభావులు కలలుగన్న ఆరోగ్య భారత్, ఆరోగ్య ఆంధ్రగా తయారు చేయాలని నవులూరి శివారెడ్డి పిలుపునిచ్చారు. ప్రతిరోజు కొంతసేపు యోగా చేయటం వల్ల మానసిక ఒత్తిడి తొలగిపోతుందన్నారు. సనాతన భారతీయ సంస్కృతి లో మహనీయులు ఆచరించిన యోగా తో నూరేళ్ళ ఆయుష్షు ను పొందవచ్చును అని అన్నారు. యోగా తో ఆరోగ్యమే కాకుండా మంచి ఆలోచనలతో సమాజాన్ని తీర్చిదిద్దవచ్చునని శివారెడ్డి వివరించారు. ప్రతిరోజూ కొన్ని నిమిషాలు యోగా సాధన చేస్తే శారీరక ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతాయని అన్నారు

# అవినీతి. అక్రమాలకు .. గొడ్డలి పార్టీ, బ్రాండ్ అంబాసిడర్...

## రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య.

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 22:**



రాష్ట్రంలో అవినీతి అక్రమాలకు భూ కబ్జాలకు, ప్రకృతి వనరుల దోపిడీకి గొడ్డలి పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అని, వారి నిరసనలకు కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య అన్నారు. ఈ రెండేళ్లలో ప్రధానమైన పది రంగాలలో జరిగిన అభివృద్ధిపై ప్రగతి నివేదికను తయారు చేసేందుకు ,రాష్ట్ర మంత్రులు ముఖ్య అధికారులతో ముఖ్యమంత్రి కమిటీనీ నియమించడం హర్షణీయ మన్నారు. భారత దేశంలో పేదలకు 4000 రూపాయల నుంచి 15000 వరకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం అది కూటమి ప్రభుత్వం మాత్రమేనని మాజీ డైరెక్టర్ అన్నారు. రాష్ట్రంలో రెండేళ్లలో జరిగిన అభివృద్ధిపై సీనియర్ నాయకులతో కలిసి స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ , గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. నేడు ప్రతి నెల ఒకటో తారీకు ఉద్యోగస్తుల జీతాలు అందుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి అనేది అంధకారంగా మారింది. పెట్టుబడులు పెట్టాలని వచ్చే పారిశ్రామికవేత్తలు ఇక్కడ రాచకం చూసి పక్క రాష్ట్రాలకు పారిపోయారని అన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఏం అభివృద్ధి జరిగిందో చెప్పలేని స్థితిలో ఆ పార్టీ నాయకులు ఉన్నారన్నారు.

ఇకపోతే రాజంపేట నియోజకవర్గంకు సంబంధించి వైఎస్సార్ పార్టీచేతకాని తనం వల్ల, నాయకుల నిర్వాకం వలన , వారి ఇసుక దోపిడీ వలనఅన్నమయ్య ప్రాజెక్టు వరదలకు కొట్టుకుపోయి. వందలాది ప్రాణాలు వరదనీటికి బలి అయ్యా అన్నారు. అలాగే నియోజవర్గంలో వైయస్సార్ పార్టీ నాయకులు చేసిన భూకబ్జాలో వేల ఎకరాల ప్రభుత్వ భూమి అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లిపోయిందన్నారు. ఇది వైయస్సార్ పార్టీ నాయకులు చేసిన ఘనకార్యం అన్నారు. భూ కబ్జాకు గురైన భూములను పేదలకు పంచుతామనే విషయంలో కృత నిశ్చయంతో తాము పనిచేస్తున్నామని త్వరలో ఆ వివరాలు వెల్లడించడం జరుగుతుందని వెంకట నరసయ్య అన్నారు. ప్రధానంగా జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో , అప్పటి నాయకుల స్వార్థం వలన నియోజవర్గానికి రావాల్సిన మెడికల్ కాలేజీ, జిల్లా కేంద్రం రాకుండా వెళ్లిపోయాయి. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో వైఫల్యాలు వారి హయాంలోనే జరిగాయి. కానీ నేడు కూటమి ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని వైయస్సార్ పార్టీ రాజంపేట ఎంపీలు ,ఎమ్మెల్యే, రోడ్డు కెక్కి వెన్నుపోటుకు రెండు ఏండ్లు, అనే కార్యక్రమం నిర్వహించడం సిగ్గుచేటు అని దుయ్యబెట్టారు. కాగా కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా, ప్రజలకు ఇచ్చిన ఆరు వాగ్దానాలను నెరవేర్చడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో నూతనంగా 23 లక్షల కోట్ల రూపాయల నూతన పెట్టుబడులు రాష్ట్రంలోకి వెలువల వచ్చాయి. దేశ చరిత్రలో ఇదొక నూతన రికార్డు. అంతేకాకుండా సుమారు 21 లక్షల నూతన ఉద్యోగ అవకాశాలు ఏర్పడ్డాయి. చంద్రబాబు నాయుడు గారి పరిపాలన దక్షత వలనే ఇది సాధ్య పడిందని వెంకట నరసయ్య ప్రశంసలు కురిపించారు. ఈరోజు జగన్ రెడ్డి హయాంలో నిర్లక్ష్యానికి గురికాబడిన పోలవరం ప్రాజెక్ట్ ,రాజధాని అమరావతి, నూతన పరిశ్రమల ఏర్పాటు విద్యాసంస్థల ఏర్పాటు శరవేగంతో ముందుకు వెళుతున్నాయి. ఓర్వలేని వైయస్సార్ పార్టీ తప్పుడు ఆరోపణలతో తప్పుడు ఆందోళనలు చేపట్టడం సిగ్గుచేటు అని అన్నారు. రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని చెడగొట్టేందుకు కుల మత విద్వేషాలను వైయస్సార్ పార్టీ రెచ్చగొట్టడం దారుణం అన్నారు. నిన్నటికి నిన్న కాపు నేతలు బొత్స ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంపై నిప్పులు జరగడం వైయస్సార్ పార్టీ వారి కుల రాజకీయాలకు పరాకాష్టన్నారు. అధికార పార్టీ నాయకులు ఆరోపణలు చేసేటప్పుడు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని బొత్స సత్యనారాయణ హెచ్చరికలు కూటమి ప్రభుత్వానికి జారీ చేయడం సిగ్గుచేటు అని అన్నారు. అధికారం లేకపోయినా నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న వైఎస్సార్సీపి నాయకులకు ఈ హెచ్చరికలను చేయాలని బొత్స సత్యనారాయణకు వెంకట నరసయ్య సూచించారు. బుడ్డ బెదిరింపులు చేస్తే కూటమి ప్రభుత్వం లొంగదని అన్నారు. వైయస్సార్ పార్టీ నాయకులు వారి ఐదేళ్ల ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ ప్రకటన చేయాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ళ ఈశ్వరయ్య పామూరు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# బొర్రా గ్రామ ప్రజల డిమాండ్: "జిప్ లైన్" వద్దు మా సాగు భూములకు పట్టాలు కావాలి



**అనంతగిరి జనసముద్రం : న్యూస్ జూన్ 23**

అనంతగిరి మండలం బొర్రా గ్రామ పంచాయతీ పరిధిలోని కోయిటిగూడ రెవిన్యూ బంజారు సర్వే నెం. 8లో ఉన్న 8.33 ఎకరాల భూమిని "జిప్ లైన్" ప్రాజెక్టు కోసం కేటాయించడాన్ని స్థానిక గిరిజన రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తమ కుటుంబాలు తరతరాలుగా సాగు చేస్తున్న భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం అన్యాయమని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామస్థుల వివరాల ప్రకారం, 1989 సంవత్సరం నుంచి "సమత" స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ గౌ. రబ్బా ప్రగాఢ రవి సహకారంతో బొర్రా ప్రాంత గిరిజనులు సాగు భూముల హక్కుల కోసం దీర్ఘకాలంగా పోరాటం చేశారు. ఈ పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో పలుమార్లు గిరిజనుల పక్షాన తీర్పులు వెలువడ్డాయని తెలిపారు. స్థానికంగా తరతరాలుగా సాగు చేస్తున్న గిరిజన కుటుంబాలకు భూ సర్వే నిర్వహించి పట్టాలు మంజూరు చేయాలని కోర్టులు ఆదేశించినప్పటికీ, ఇప్పటి వరకు అధికారులు ఆ తీర్పులను అమలు చేయలేదని ఆరోపించారు.

అయితే, గిరిజనులకు పట్టాలు ఇవ్వకుండా, ఇటీవల ఏపీ టూరిజం శాఖ మరియు "బొర్రా జిప్ లైన్" నిర్వహణ కోసం దరఖాస్తు చేసిన ప్రైవేట్ వ్యక్తులకు అధికారులు వేగంగా అనుమతులు మంజూరు చేశారని గ్రామస్థులు విమర్శించారు. కోర్టు తీర్పులను అమలు చేయడంలో నిర్లక్ష్యం చూపుతూ, గిరిజనుల సాగు భూములను ఇతరులకు కేటాయించడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు.

ప్రస్తుతం కోయిటిగూడ గ్రామానికి చెందిన సోమేల ఇందోర్, కొర్రా సింహాద్రి, జన్ని మల్లన్న, జన్ని పెంటయ్య, జన్ని రామస్వామి కుటుంబాలు ఆ భూమిలో సాగు చేస్తూ జీవనోపాధి పొందుతున్నాయని తెలిపారు. ఈ విషయాలు రెవెన్యూ అధికారులకు పూర్తిగా తెలిసినా, రైతులకు భూ హక్కులు కల్పించకుండా జిప్ లైన్ ప్రాజెక్టుకు భూమి కేటాయించడం బాధాకరమని అన్నారు.

కావున బొర్రా జిప్ లైన్ ప్రాజెక్టును తక్షణమే రద్దు చేసి, సర్వే నెం. 8లో సాగు చేస్తున్న గిరిజన రైతులకు భూ పట్టాలు మంజూరు చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు, అనంతగిరి మండల రెవెన్యూ అధికారులను గ్రామస్థులు కోరారు. కోర్టు తీర్పులను అమలు చేసి గిరిజనుల హక్కులను పరిరక్షించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మలేరియా వ్యతిరేక మాసోత్సవాన్ని జయప్రదం చేయాలి





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 22:**

ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ భావన,గాండ్లపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయురాలు మేరీ ఆధ్వర్యంలో సిద్దవటం సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బ రాయుడు"మలేరియావ్యతిరేకమాసోత్సవం",అతిసార వ్యాధి,పల్స్ పోలియో గురించి సోమవారం విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.

డాక్టర్ భావన మాట్లాడుతు అతి సారా వ్యాధి ప్రబలకుండా వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రతపాటించాలనిసూచించారు.

ఇండ్ల సుబ్బారాయుడు మాట్లాడుతు దోమలు కుట్టకుండా వేపాకు పొగ వేసుకోవాలని, దోమతెరలలోనే నిద్రించాలని సూచించారు.సూపర్ వైజర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతు ఈ నెల 28 న జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం,మగ ఆరోగ్య కార్యకర్త వెంకటసుబ్బయ్య, సిహెచ్ఓ ఈశ్వరమ్మ, ఏఎన్ఎం కరీమున్నిసా, ఆశా కార్యకర్త మల్లేశ్వరి పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యాలయానికి ఆమడ దూరంలో అక్రమ లేఅవుట్

## అవగాహన బోర్డు పీకేసిన పట్టించుకోని అధికారులు




**మొగల్తూరు, జూన్ 22 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**



మొగల్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయానికి సమీపంలోనే అక్రమ లేఅవుట్ ఏర్పాటు చేసిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన పంచాయతీ వారి హెచ్చరిక బోర్డును గుర్తుతెలియని వ్యక్తులు( లేఔట్ యాజమాన్యం ) తొలగించినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ భూములను అనుమతులు లేకుండా ప్లాట్లుగా విభజించి విక్రయాలకు సిద్ధం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకుంటామని అధికారులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ, పంచాయతీ కార్యాలయానికి సమీపంలోనే ఇటువంటి కార్యకలాపాలు కొనసాగడం అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు విమర్శిస్తున్నారు.

అక్రమ లేఅవుట్ వద్ద ఏర్పాటు చేసిన అవగాహన బోర్డును తొలగించిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవడంతో పాటు, లేఅవుట్ ఏర్పాటుపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో భక్తుల సందడి..







**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జూన్.22.**

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తుల సందడి అధికమైంది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు.

దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్ధ ప్రసాదాల్ని స్వీకరించారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా క్యూలైనుల్లో అడుగడుగునా తాగునీరు వంటి కనీస వసతుల్ని ఏర్పాటు చేశారు.

# బాధితులకు సత్వర న్యాయమే లక్ష్యం: ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు: అన్నమయ్య జిల్లా ఎస్పీ

## మానవత్వం చాటుకుంటూ.. నడవలేని బాధితుల వద్దకే వెళ్లి అర్జీల స్వీకరణ..

**జనసముద్రం న్యూస్, మదనపల్లె, జూన్ 22:**


ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ అలసత్వం ప్రదర్శించరాదని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,. గారు స్పష్టం చేశారు.

సోమవారం మదనపల్లెలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు.

జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల నుంచి అర్జీలు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ముఖ్యంగా కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, వృద్ధులైన తల్లిదండ్రులపై వేధింపులు, ఆస్తి వివాదాలు, నకిలీ పత్రాల సృష్టి, అధిక వడ్డీల వ్యాపారుల ఆగడాలు, ఆన్‌లైన్ మరియు ప్రేమ పేరుతో జరిగిన మోసాలకు సంబంధించిన పలు ఫిర్యాదులు ఈ కార్యక్రమానికి వచ్చాయి.

ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా తమ సమస్యలను విన్నవించుకోగా, ఎస్పీ గారు వెంటనే స్పందించి సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా



ఫోన్‌లో మాట్లాడారు. బాధితులకు చట్ట పరిధిలో తక్షణమే న్యాయం జరిగేలా కఠిన చర్యలు తీసుకోవాలని, తీసుకున్న చర్యల నివేదికను వెంటనే జిల్లా ప్రధాన కార్యాలయానికి పంపాలని ఆదేశించారు.

మానవత్వం చాటుకున్న ఎస్పీ గారు..

ఈ కార్యక్రమంలో ఎస్పీ గారు తన మానవత్వాన్ని చాటుకున్నారు. వృద్ధాప్యం మరియు అనారోగ్యంతో నడవలేని నిస్సహాయ స్థితిలో కార్యాలయానికి వచ్చిన పలువురు బాధితుల వద్దకే ఆయన స్వయంగా వెళ్ళి వారి సమస్యలను సావధానంగా విన్నారు. వారిలో భరోసా నింపుతూ తక్షణ న్యాయం



జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

స్థానిక కార్యాలయాల్లోనూ ఫిర్యాదు చేయవచ్చు..

వివిధ కారణాల వల్ల జిల్లా కేంద్రానికి రాలేని వారు తమ పరిధిలోని స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్ లేదా సబ్ డివిజన్ కార్యాలయాల్లో సైతం నేరుగా ఫిర్యాదులు చేయవచ్చని ఎస్పీ సూచించారు. అక్కడ ఇచ్చే ఫిర్యాదులను కూడా 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' అర్జీలుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం అందించడం జరుగుతుందని శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు ప్రజలకు భరోసా ఇచ్చారు.

# సత్తుపల్లికొవ్వూరు రైల్వే లైన్‌తో జీలుగుమిల్లికి మహర్దశ

**- ఏజెన్సీ అభివృద్ధికి కొత్త ఊపు :**
**- జనసేన నేత గడ్డమణుగు రవికుమార్**

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి, జీలుగుమిల్లి, జూన్-22:**

సత్తుపల్లికొవ్వూరు రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఏజెన్సీ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం సాకారమయ్యే దిశగా కీలక ముందడుగని మాజీ జడ్పిటిసి, ద్వారక తిరుమల చిన్న వెంకన్న దేవస్థానం ధర్మకర్త మండలి స్పెషల్ ఇన్వైటి, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ అన్నారు. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే రాష్ట్ర సరిహద్దు మండలమైన జీలుగుమిల్లికి ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు అభివృద్ధికి కొత్త మార్గాలు తెరుచుకుంటాయని పేర్కొన్నారు.

జీలుగుమిల్లిలో సోమవారం ఆయన మాట్లాడుతూ, సత్తుపల్లికొవ్వూరు మధ్య సుమారు 119 కిలోమీటర్ల రైల్వే మార్గం నిర్మాణం పూర్తయితే హైదరాబాద్,



విశాఖపట్నం వంటి ప్రధాన నగరాలకు ప్రయాణం మరింత సులభతరం అవుతుందని తెలిపారు. అశ్వరావుపేట, జీలుగుమిల్లి తదితర పరిసర ప్రాంతాలురవాణా, వాణిజ్య రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించి పట్టణీకరణ దిశగా అడుగులు వేస్తాయని అన్నారు.

రైల్వే లైన్ అందుబాటులోకి రావడం వల్ల రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ ఖర్చుతో వేగంగా మార్కెట్లకు తరలించే అవకాశం లభిస్తుందని చెప్పారు.

అలాగే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు సమీప పట్టణాలు, నగరాలకు సులభంగా చేరుకునే సౌకర్యం కలుగుతుందని వివరించారు.

ఏజెన్సీ ప్రాంత ఆర్థికాభివృద్ధికి ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుందని, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని రవికుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక రైల్వే మార్గం త్వరితగతిన పూర్తయి ప్రజలకు అందుబాటులోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. దశాబ్దాలుగా ఏజెన్సీ వాసులు ఎదురు చూస్తున్న ఆంధ్రా, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలకు మణిహారం, ఆంధ్రాకు ముఖద్వారం అయిన జీలుగుమిల్లికి రైల్వే స్టేషన్ రావడం, రైల్వే లైనుకు ఆమోదం తెలిపిన ఎన్డీఏ ప్రభుత్వానికి, కృతజ్ఞతలు తెలిపారు.

# చెత్త కుప్ప కాదు.. పంటకాలవే!

## శుక్రవారం బజార్ దేవుడు హాలు వద్ద దారుణ పరిస్థితి




**పాలకొల్లు జూన్ 22 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

పాలకొల్లు పట్టణంలోని శుక్రవారం బజార్ ప్రాంతంలో దేవుడు హాలు వద్ద పుట్టగొడుగుల వెలసిన బట్టల షాపులు వల్ల పంటకాలవ చెత్త కుప్పగా మారింది. కాలువ ఒడ్డున భారీగా ప్లాస్టిక్ వ్యర్థాలు, గృహ చెత్త, ఇతర వ్యర్థ పదార్థాలను పడేయడంతో కాలువ నీరు కలుషితమై దుర్వాసన వెదజల్లుతోంది.

కాలువలో చెత్త పేరుకుపోవడంతో నీటి ప్రవాహం సరిగా సాగక దోమలు, ఈగలు విపరీతంగా పెరిగే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్లీన్ స్వీప్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ కలెక్టర్లు ఎమ్మెల్యేలు ప్రజలలో అవగాహన చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుంటే మంత్రి ఇలాకాలో




ఈ పరిస్థితిని ప్రస్తుతం చర్చిని అంశంగా మారింది. దేవుడు హాలు వద్ద చుట్టుపక్కల ఉన్న దుకాణాలను నియమ నిబంధనలు పాటించని దుకాణాలను మూసివేయాలని ప్రయాణికులు వినియోగదారులు కోరుతున్నారు. వ్యాపార సముదాయాలు, నివాస ప్రాంతాల మధ్యలో ఉన్న ఈ కాలువ అపరిశుభ్రంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పారిశుద్ధ్య సిబ్బంది తరచూ చెత్త తొలగింపు చర్యలు చేపట్టాలని, కాలువలో వ్యర్థాలు వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. వెంటనే కాలువను శుభ్రపరిచి పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపరచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





# వైభవోపేతంగా శ్రీ వేంకటేశ్వరుని ఊంజల సేవ.





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.22.**

భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ ఊంజల సేవను వైభవోపేతంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

# పేద కుటుంబాల్లో ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా మెయిల్ క్రిష్ణారెడ్డి.





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.22.**

మండలంలోని పేద కుటుంబాల్లో ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు పని చేస్తున్నారని ఆ సంస్థ పీ4 ప్రాజెక్ట్ మేనేజర్ బి.చింతయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.రఘురామ్ పేర్కొన్నారు.

ఆయా పేద కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకొనేందుకు పీ4(పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) ప్రాజెక్టులో భాగంగా క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు ఆర్థిక సాయం అందించి ఆ బంగారు కుటుంబాలకు మేలు చేకూరుస్తున్నారని చెప్పారు. పీ4 ప్రాజెక్ట్‌లో భాగంగా మార్గదర్శి మెయిల్ కంపెనీ సహకారంతో ఏపీఎంఏఎస్ ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు మండల పరిధిలోని పలువురు దర్జీలకు కుట్టు మిషన్లను అందించారు.

అలాగే గుడ్లవల్లేరులో పాగోలు జ్యోతికి రూ.46వేల విలువైన కిరణా దుకాణాన్ని అందించారు. బంగారు మిత్ర గుజ్జర్లమూడి కుసుమ, మల్లి పాల్గొన్నారు.

# చిన్న బుడ్డయ్య మృతి పై విచారణ జరిపించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 22:**

అన్నమయ్య జిల్లా మదనపల్లె నారమాకుల తండాకు చెందిన చిన్న బుడ్డ నాయక్ మృతిపై విచారణ జరిపించాలని కలెక్టరేట్ ఎదుట సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మురళి మాట్లాడుతూ.. తండా నుంచి ఈ నెల 18రాత్రి బైక్ పై చెంబకూరు రోడ్డు గుండా మదనపల్లెకు వస్తుండగా దండువారిపల్లి వద్ద చిన్న బుడ్డానాయక్ (38) అక్కడి కక్కడే మృతి చెంది ఉండడం తెలిసిందే. అయితే అతనిని ఎవరో కావాలనే చంపేశారని, రోడ్డు ప్రమాదం కాదని ఆరోపిస్తూ మృతుడి బంధువులు కలెక్టరేట్ వద్ద ఆందోళనకు దిగారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వైఎస్ఆర్సీపీ వీధి నాటకాలను జనం నమ్మరు: మంత్రి నారాయణ

**నెల్లూరు, జూన్ 22, జనసముద్రం జిల్లా ప్రతినిధి**




నెల్లూరు కలెక్టరేట్ నోటీసులొస్తే రోడ్డెక్కడం సిగ్గుచేటు. తప్పు ఎక్కడ జరిగినా చట్టం తన పని తాను చేసుకుపోతుంది నిబంధనల ఉల్లంఘనలపై అధికారులు నోటీసులు ఇస్తే వైఎస్ఆర్సీపీ నేతలు రోడ్డెక్కి వీధి నాటకాలు వేయడం సిగ్గుచేటని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాజకీయ లబ్ధి కోసం చేసే డ్రామాలను జనం నమ్మరన్నారు.కలెక్టరేట్ లో జరిగిన గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్న మంత్రి వైఎస్ఆర్సీపీ ఆందోళనపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందించారు.నెల్లూరులో ఎంఎల్సీ చంద్రశేఖర్ రెడ్డి కాలేజీకి నోటీసులు ఇవ్వడంపై జరుగుతున్న రాద్ధాంతంపై మంత్రి హాట్ మాట్లాడినారు చేశారు. అసలు ఆ నోటీసుల వ్యవహారం తనకు తెలియనే తెలియదని, మొన్న భీమవరంలో నారాయణ విద్యాసంస్థలకు కూడా అధికారులు నోటీసులు ఇచ్చారని, ఆ విషయాన్ని తన వియ్యంకుడు గంటా శ్రీనివాసరావు ఫోన్ చేసి చెబితేనే తనకు తెలిసిందని వెల్లడించారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సరిచేసుకోవాలి తప్ప రోడ్డెక్కి ఆందోళనలు చేయాల్సిన అవసరం లేదన్నారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో కక్షగట్టి నారాయణ గ్రూప్స్‌ను రకరకాలుగా వేధించారన్నారు.

అప్పటి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి నేరుగా వచ్చి ఆందోళన చేసినా తాము ఓపిక పట్టి అధికారుల క్లియరెన్స్ తెచ్చుకున్నామే తప్ప రాజకీయం చేయలేదని గుర్తుచేశారు. మీలా లబ్ధి పొందాలనుకుంటే అప్పట్లో రోజుకో ఆందోళన చేసేవాళ్లమన్నారు.కూటమి ప్రభుత్వం వ్యాపారస్తులను, విద్యాసంస్థలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఇబ్బంది పెట్టదని, ఎవరిపైనా కక్షపూరితంగా వ్యవహరించదని, తప్పు ఎక్కడ జరిగినా చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు.

# గిరిజన సేవలకు గుర్తింపుగా ఉపాధ్యాయుడు జి. బాలకృష్ణకు డాక్టరేట్.



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది జూన్ 22**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం యూ. చీడిపాలెం జి.యు.పి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. బాలకృష్ణకు ఆయన అందిస్తున్న విశిష్ట సామాజిక సేవలకు గుర్తింపుగా డాక్టరేట్ పురస్కారం లభించింది. సౌత్ ఆఫ్రికాలోని ఇపికైజో ప్రోఫెతిక్ బైబిల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జూన్ 21న హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. గిరిజన మారుమూల ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యాబోధనతో పాటు గిరిజనుల సంక్షేమం కోసం బాలకృష్ణ విశేషంగా కృషి చేస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి స్వంత ఖర్చులతో వైద్య సహాయం అందించడం, తాగునీటి సదుపాయాల కల్పన, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి సేవలను కొనసాగిస్తున్నారు. అదేవిధంగా వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో పేదలు, అనాథలు, వృద్ధులకు బట్టలు, భోజనం, దుప్పట్లు పంపిణీ చేస్తూ వారి అవసరాల్లో అండగా నిలుస్తున్నారు. గ్రామాల్లో విద్యుత్, రహదారులు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కోసం అధికారులను కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. తన సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, నాగాలాండ్ తదితర రాష్ట్రాల నుంచి ఎంపికైన వారిలో జి.బాలకృష్ణకు డాక్టరేట్ ప్రదానం చేయడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో గిరిజన ప్రజల అభ్యున్నతి కోసం మరింత విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.

# యోగాతో సమాజం ఆరోగ్యంగా ఉంటుంది: సామాజిక కార్యకర్త అర్జున్ రెడ్డి

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేదిజూన్ 22**

అల్లూరి జిల్లా కొయ్యురు ప్రపంచ యోగా దినోత్సవాన్నిపురస్కరించుకునిఅల్లూరిసీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం కొమ్మిక పంచాయతీ పరిధిలోని కొత్త బొర్రంపేట గ్రామంలో సామాజిక కార్యకర్త అర్జున్ రెడ్డి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి యోగా అభ్యాసం చేసిన అర్జున్ రెడ్డి, యోగా మరియు వ్యాయామం ఆరోగ్యకరమైన జీవనానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.



నిత్యం యోగా, వ్యాయామం, ధ్యానం చేయడం వల్ల శారీరకంగా,మానసికంగాదృఢత్వం పెరుగుతుందని, ఏకాగ్రత, క్రమశిక్షణ అలవడతాయని ఆయన తెలిపారు. సమాజం, దేశం, ప్రపంచం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగా, ధ్యానం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని అన్నారు.

ఈ సందర్భంగా ప్రపంచ యోగా దినోత్సవానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చిన భారత ప్రధాని నరేంద్ర మోడీ కు చిన్నారులు, అర్జున్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో గ్రామస్తులు, చిన్నారులు పాల్గొని యోగా ప్రాముఖ్యతను తెలుసుకున్నారు.

# భవనం లేని బడి... ఇంటి వద్దే విద్యాబోధన రాజులపాడు గిరిజన చిన్నారుల దుస్థితి.

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది జూన్ 22**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం బూదరాళ్ల పంచాయతీ పరిధిలోని రాజులపాడు గ్రామంలో పాఠశాల భవనం లేకుండానే విద్యార్థులకు విద్యాబోధన కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. విద్యాబోధన ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు గ్రామంలో శాశ్వత పాఠశాల భవనం ఏర్పాటు కాకపోవడం గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం భాషా వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న సూరిబాబు ఇంటి వద్దనే విద్యార్థులకు బోధన జరుగుతోంది. అయితే అక్కడ పాఠశాల భవనం లేకపోవడంతో పాటు వంటశాల (కిచెన్ షెడ్), మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కూడా



అందుబాటులో లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ప్రాథమిక మౌలిక సదుపాయాలు లేని పరిస్థితుల్లో విద్యాభ్యాసం కొనసాగడం చిన్నారులకు ఇబ్బందికరంగామారిందనితల్లిదండ్రులు చెబుతున్నారు.


వర్షాకాలంసహాప్రతికూలవాతావరణ పరిస్థితుల్లోనూ విద్యార్థులు తాత్కాలిక ఏర్పాట్ల మధ్యనే చదువులు కొనసాగించాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. ఇదివిద్యాహక్కు అమలుపై ప్రశ్నలు లేవనెత్తుతోందని అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వాలు మారుతున్నా, అధికారులు బదిలీ అవుతున్నా రాజులపాడు గ్రామంలో శాశ్వత పాఠశాల ఏర్పాటు అంశం మాత్రం కార్యరూపం దాల్చకపోవడం బాధాకరమని గ్రామస్థులు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుకునే పాలకులు తక్షణమే స్పందించి పాఠశాల భవనం, వంటశాల, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే నాయకర్ నియోజకవర్గం ఇంచార్జ్ రామరాజు

**నరసాపురం జూన్ 22 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం మండలం కొత్త నవరసపురం గ్రామంలో రూ.55 లక్షల వ్యయంతో నిర్మించిన 0.5 ఎమ్మెడి మైక్రో ఫిల్టర్ ప్లాంట్, 40 కె ల్ ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్ 40 సంప్ ప్రారంభోత్సవ కార్యక్రమంసోమవారంఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.



గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన పనులను దశలవారీగా చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన తాగునీటి సరఫరా కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, నరసాపురం ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, మరియు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.




# విలేకరుల పిల్లలకు ప్రైవేట్ స్కూల్ ఫీజులో 50 శాతం మినహాయింపునివ్వాలి



**భీమవరం జూన్ 22 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

ప్రైవేటు విద్యాసంస్థల్లో గుర్తింపు పొందిన విలేకరుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇప్పించాలని కోరుతూ ఏపీయుజెడబ్ల్యూ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టర్ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయుజెడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు విఎస్ సాయిబాబా, గజపతి వరప్రసాద్, వి లింగమూర్తి, చినబాబు, ఎన్ సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కాపు నేతల సమా వేశాన్ని ఖండించిన మాచర్ల జనసేన పార్టీ

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 22;**

ఇటీవల జరిగిన వైసీపీ కాపు నేతల సమావేశాన్ని మాచర్ల నియోజకవర్గం జనసేన పార్టీ ఖండించడం జరిగింది. మీరు చేసే కుల రాజకీయాలు ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే రాజకీయాలను ఈనాటి జనసేన పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం ఒక బలమైన కూటమిగా ఏర్పడి ఒక సుపరిపాలన అందిస్తూ ఉంటే, భవిష్యత్తు ఏమిటో




అర్థం కాక వైసిపి పార్టీ ఇలా కులాల మధ్య, కూటమి ప్రభుత్వం మధ్య చిచ్చుపెట్టే పాత్రలు చేస్తుందని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పులి హరిప్రసాద్ సోమవారం మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ కొప్పుల వెంకటరమణ, నాయకులు భీమా అమరయ్య, కటకం భవన్నారాయణ, కటకం నరేష్, కొత్త వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు జనసేన 45 సైకిళ్ల పంపిణీ

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూన్ 22 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

విద్యార్థినుల విద్యా ప్రయాణాన్ని సులభతరం చేయడమే లక్ష్యంగా గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకురాలు దరీసినా ఫాతిమారాణి చొరవ చూపారు. స్థానిక ఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా, నియోజకవర్గంలోని పేద విద్యార్థినులకు ఆమె 45 సైకిళ్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఫాతిమారాణి మాట్లాడుతూ...బాలికల విద్యే సమాజ పురోగతికి కీలకం. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకోవాలనే ఆసక్తి ఉన్నా, రవాణా సౌకర్యాలు లేక విద్యార్థినులు ఇబ్బంది పడుతున్నారని గుర్తించాం. వారి చదువుకు ఎటువంటి ఆటంకాలు కలగకూడదనే ఉద్దేశంతోనే ఈ చిన్న సాయం చేస్తున్నాం అని పేర్కొన్నారు.

విద్యార్థినులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆమె



సైకిళ్లు పంపిణీ చేస్తున్న జనసేన నాయకులు.

ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండల జనసేన పార్టీ అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి, టౌన్ జనసేన అధ్యక్షులు కోట అంజన్ కుమార్, స్థానిక గ్రామ నాయకులు నారాయణస్వామి, నాగబాబు, మనోహర్, బాలాజీ, సత్య తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండలంలోని పార్టీ కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు అధిక సంఖ్యలో హాజరై విద్యార్థినులను ఉత్సాహపరిచారు.

# నూతన సిఐ బాల సురేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు..

**కుక్కునూరు ది. 22 జూన్ 2026,**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**

కుక్కునూరు సర్కిల్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న రమేష్ బదిలీ అవటంతో ఆ స్థానంలోనికి పి బాల సురేష్ బాబు కుక్కునూరు సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఛార్జ్ తీసుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా కుక్కునూరు మండల బిజెపి నాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా తో సత్కరించి, స్వీట్స్ పంచి స్వాగతం పలకటం జరిగింది. ఈ సందర్భంగా కుక్కునూరు సర్కిల్ పరిధిలో గల సమస్యల గురించి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గారికి వివరించడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించి కుక్కునూరు సర్కిల్ పరిధిలో గల కుక్కునూరు మరియు వేలేర్ పాడు పోలీస్ స్టేషన్ల పరిధిలోగల గ్రామాలలో లా అండ్ ఆర్డర్ పరిరక్షించడంలో తన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తానని తెలియజేశారు.




ఈ కార్యక్రమంలో బిజెపి ఏలూరు జిల్లా ధార్మిక సెల్ కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మణాచార్యులు, బిజెపి కుక్కునూరు మండల ప్రధాన కార్యదర్శి బాల మణికంఠ, కుక్కునూరు మండల యో మోర్చా నాయకులు బొల్లు చైతన్య, సీనియర్ నాయకులు రాచమడుగు వరలక్ష్మి, రాచమడుగు నిరంజన్, కరెడ్ల శివ పాల్గొనడం జరిగింది.

# అధ్వానంగా మారిన రోడ్లు. బురదమయమైన మార్గాలతో ప్రజల ఇక్కట్లు.





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూన్ 22 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల మండలం గుండుగొలనుకుంట సమస్యపై ప్రజల ఆందోళన చెరువులో నీళ్లు వదలడం వల్ల, వర్షాకాలం రాగానే రోడ్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. సరైన డ్రైనేజీ సౌకర్యాలు లేకపోవడం, రహదారులు అధ్వానంగా తయారవ్వడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.బురదతో నిండిన మార్గాలు రోడ్ల మీద భారీగా నీరు చేరడంతో అవి బురదమయంగా మారి, వాహనదారులు, పాదచారులు ప్రయాణించడానికి నరకప్రాయంగా మారింది.నిలిచిన మురుగునీటి వల్ల దుర్వాసన వెదజల్లుతూ,స్థానికులుతీవ్రఇబ్బందులకుగురవుతున్నారు. దీనివల్ల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఎన్నోసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా, సమస్య పరిష్కారానికి ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ప్రజలు వాపోతున్నారు. గుండుగోలను కుంట పరిధిలో రోడ్ల పరిస్థితి దయనీయంగా మారిందని స్థానికులు తెలుపుతున్నారు. ప్రభుత్వం మరియు స్థానిక యంత్రాంగం వెంటనే స్పందించి, శాశ్వత ప్రాతిపదికన డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, రోడ్లను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. అభివృద్ధి అంటేనే మద్దిపాటి వెంకట రాజు గుండుగొలనుకుంట కూటమి నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్తే వెంటనే పరిష్కారం జరుగుతుందని గ్రామస్తులు కోరుతున్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram